Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 35 పేజీలు 8 వెల : 5 మంగళవారం 22 జూలై 2025






## స్మార్ట్ మీటర్ల బిగింపు దుష్ప్రచారం

ఒంగోలు: వైకాపా హయాంలో నాసిరకం మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన అందరికీ శిక్ష పడుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో చట్టం తన పని తాను చేస్తోందని చెప్పారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించబోమని గతంలో చెప్పాం. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదు. ఎక్కువ విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. వైకాపా హయాంలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 'తల్లికి వందనం' ద్వారా రూ.10వేల కోట్లు-అందజేశాం. విద్యార్థులకు కావాల్సిన వస్తువులన్నీ మంచి క్వాలిటీ-తో ఇచ్చాం. రాజకీయ నాయకుల ఫొటోలు వేయకుండా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశాం. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది.' అని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.




# ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

**అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి:** ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో జీరో ఫేర్ టికెట్ ఇవ్వాలని సంబంధిత అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఏ రాష్ట్రాలకు ఎంత భారం అనే అంశంపై చర్చించారు. ఉచిత ప్రయాణంతో లబ్ధి, 100 శాతం రాయితీ వివరాలను మహిళలకు ఇచ్చే జీరో ఫేర్ టికెట్‌లో పొందుపర్చాలన్నారు. ఈ పథకం ఆర్టీసీకి భారం కాకుండా ఆదాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. నిర్వహణ వ్యయం తగ్గింపుతో సంస్థను లాభాల బాట పట్టించాలన్నారు. లాభాల ఆర్జన విధానాలు, మార్గాలపై కార్యాచరణ రూపొందించాలి. రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులే కొనుగోలు చేయాలని సూచించారు. . ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్‌గా మారిస్తే నిర్వహణ వ్యయం తగ్గుతుంది. ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలి. అన్ని ఆర్టీసీ డిపోల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు-పై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. అయితే ఉచిత బస్సులను కేవలం జిల్లా ప్రయాణాలకే పరిమితం చేశారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యాన్నిప్రకటించారు. ఈ క్రమంలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. ఆర్టీసిపై ఎం భారం పడుతుందనే విషయంపై చర్చిస్తున్నారు. అలాగే లెక్కలు తీస్తున్నారు.

## ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తాం



**శరవేగంగా అమరావతి టవర్ల నిర్మాణం**

**అమరావతి ప్రాంతంలో పర్యటించిన మంత్రి నారాయణ**

అమరావతి: రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎవరూ అభ్యంతరం చెప్పలేదని.. ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలకశాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. సబ్ కమిటీలో మాట్లాడిన తర్వాత ల్యాండ్ పూలింగ్‌పై ముందుకెళ్తామని చెప్పు కొచ్చారు. అమరావతి క్యాపిటల్ సిటీలో లీగల్, టెక్నీకల్ సమస్యలు అన్ని పరిష్కరించామని తెలిపారు. సోమవారం, అమరావతిలో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధానిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లకు టెండర్లు పిలిచామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, మంత్రుల బంగ్లాలు పరిశీలించామని మంత్రి నారాయణ చెప్పారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు 12 టవర్లు కేటాయించామని, మొత్తం 288 అపార్టుమెంట్లు అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆలిండియా సర్వీస్ అధికారులకు ఆరు టవర్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ దాదాపు పూర్తయిందని, నాన్ గెజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణం కూడా దాదాపు పూర్తయిందని వెల్లడించారు. హ్యాపీనెస్ట్‌లో ఆరు టవర్లు ఏర్పాటు-అవుతున్నాయని వివరించారు. వచ్చే మార్చ్ 31వ తేదీ లోపు ఆయా నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులని ఆదేశించారు మంత్రి నారాయణ. ఆలిండియా సర్వీసు అధికారుల టవర్లు ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి అవుతాయని, ఐకానిక్ టవర్ డిజైన్‌లు కూడా దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. నార్మన్ ఫోస్టర్ బృందం అమరావతికి వస్తారని.. వారితో ఐకానిక్ టవర్ డిజైన్లపై చర్చిస్తామని తెలిపారు. 75 కంపెనీలకు భూ కేటాయింపు జరిగిందని, డిసెంబర్ చివరిలోగా అన్ని పనులని పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రైతులు, కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టిందని మంత్రి నారాయణ విమర్శించారు.



## ఆధారాలతోనే ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్

**జిల్లాకో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు**

**లక్ష సిసి కెమరాలు ఏర్పాటు చేసే యోచన**

**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

శ్రీసత్యసాయి: అవనీతిపై ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్ విషయంలో అన్ని ఆధారలతోనే ముందుకు వెళ్లామని అన్నారు. సోమవారం ఆమె శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్ గురించి మాట్లాడారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని అన్నారు. న్యాయస్థానానికి సరైన ఆధారాలు ఇవ్వకపోతే రిమాండ్‌కు ఇవ్వరు కదా అని అన్నారు. ప్రొసీజర్ యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పీఎస్ ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని తెలిపారు. రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గం, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటున్నట్లు- వివరించారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. ఒక ఎంపీని అరెస్ట్ చేయాలంటే అన్ని ఆధారాలు ఉంటే తప్ప అరెస్టు చేయమన్నారు. పక్కా ఆధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు. అక్రమ అరెస్ట్ అంటే.. సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిందని ఆమె వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించి ఫైళ్ల దహనం కేసు, అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కేసులో ఇంకా విచారణ కొనసాగు తూనే ఉందని.. ఇంకా ముగిసిపోలేదని ఆమె అన్నారు. గండికోటలో బాలిక హత్య కేసుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో నిందితుడి పై క్లారిటీ వస్తుందని హోం మంత్రి తెలిపారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్



అమరావతి: గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.2027 నాటికి 2 గిగావాట్లు-, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు- చేయాలని ప్రణాళిక చేశారు.

గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు- సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన

**ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నూతన విధానం రూపొందించాలని సూచించారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల దిగుమతులు తగ్గించడం, ఉత్పత్తి పెంచడం, ఎగుమతుల లక్ష్యంగా నూతన విధానం ఉండాలని స్పష్టం చేశారు.**




## అధికారంలో ఉన్నా..లేకున్నా టిడిపి ప్రజలపక్షం

**ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం మాది**

**ఇంటింటికి తెలుగుదేశంలో మంత్రి అచ్చన్నాయుడు**

2లో..



## ఎపిలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

**హెచ్చరించిన వాతావరణ శాఖ**

**వర్షాలతో రైతుల్లో**

2లో..

# అధికారంలో ఉన్నా..లేకున్నా టిడిపి ప్రజలపక్షం



విశాఖపట్నం :తెలుగుదేశం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. టీడీపీ అధికారంలో ఉంటే ప్రజల కోసం పని చేస్తామని.. ప్రతిపక్షంలో ఉంటే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి పోరాడుతామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దుర్మార్గుడైన జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయం అందించారని తెలిపారు. 2019లో 151 సీట్లు గెలవడంతో జగన్ ప్రభుత్వానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో అని వార్నింగ్ ఇచ్చారు. సోమవారం పెందుర్తి మండలం గుర్రంపాలెం గ్రామంలో పెందుర్తి ఇన్‌చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం, సుపరిపాలనలో ముందడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలన ఎలా ఉంది..?, సంక్షేమ పథకాలు సరిగ్గా అందుతున్నాయా లేదా..? అని మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం 'సుపరిపాలనలో ముందడుగు' అని ఉద్ఘాటించారు. 2019 తర్వాత తెలుగుదేశం చాలా ఇబ్బందులకు గురైందని చెప్పుకొచ్చారు. ఒక సమయంలో టీ–డీపీ ఏమవుతుందోనని ఆవేదన చెందానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వైసీపీ పార్టీ లాగా గాలికి పుట్టలేదని.. ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీ ఇదని ఉద్ఘాటించారు. 2019 తర్వాత ఏపీ పేరు చెబితే.. ఇతర రాష్ట్రాల వారు భయపడే పరిస్థితి ఉండేదని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లాంటి ఒక అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని అభివర్ణించారు. రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని చెప్పారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని ఉద్ఘాటించారు. ఏపీలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మూడు వాయిదాల్లో రూ. 20000లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

న్యూఢిల్లీ: ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగుతోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విదేశీ మీడియా కావాలనే ప్రమాదంపై అనుచిత వార్తలు ప్రచారం చేస్తోందని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో.. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహిస్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి అన్నారు. మొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక




నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు– తెలిసింది. సాధారణంగా, బ్లాక్ బాక్స్‌కు నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీదారుకు పంపడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటిసారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ ప్రక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు. ఇది భారతదేశ పౌర విమానయాన రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా ఆయన అభివర్ణించారు. దర్యాప్తు ప్రక్రియలో నిష్పాక్షికతను మంత్రి సమర్థించారు. కొన్ని విదేశీ మీడియా సంస్థలు ఈ ప్రమాదంపై తమ సొంత కథనాలను రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. అలాంటి కథనాలను తాను గమనించానని, వాటిని నమ్మొద్దన్నారు. ఈ సందర్భంగా, ఎయిర్ ఇండియా లేదా బోయింగ్ వంటి సంస్థలకు మద్దతు ఇవ్వడం కాదని, తమ లక్ష్యం కేవలం సత్యాన్ని వెలికితీసేందుకేనని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దర్యాప్తు ప్రక్రియను

అందరూ

గౌరవించాలని, నిజమైన సమాచారం తుది నివేదిక ద్వారా బయటకు వస్తుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి విమాన ప్రమాద దర్యాప్తులు అంతర్జాతీయంగా ఒక నిర్దిష్ట ప్రక్రియను అనుసరిస్తాయని మంత్రి వివరించారు. భారతదేశం కూడా ఈ అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడి ఉందని, ఈ దర్యాప్తు ఆ దిశగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద కారణాలను గుర్తించేందుకు సమగ్ర విశ్లేషణ జరుగుతోందని, తుది నివేదికలో అన్ని వివరాలు స్పష్టమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంపై లోక్‌సభలో జరిగిన చర్చల సందర్భంగా, కార్యకలాపాలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.

# లిక్కర్ మాఫియా గుప్పిట్లో ప్రభుత్వం

హైదరాబాద్: కుల వృత్తులను కాపాడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని నాశనం చేయాలని చూస్తుందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఏ కుల వృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆదాయం వచ్చే కుల వృత్తులను ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందన్నారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల పొలం ఇస్తామని చెప్పారు. గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. కల్లు కంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయి. ఉప్పల్‌లో తాటి చెట్లు– కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారు. కల్లు కంపౌండ్‌ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోంది. లిక్కర్ కంపెనీలు, డిస్టలరీలన్ని ఒకరిద్దరి చేతుల్లో నడుస్తున్నాయి. లిక్కర్ కంపెనీల కమిషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డరు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారు. కుల వృత్తిని అవమానించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని నిషేధించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలం అవుతుంది. కల్తీ పాలు అరిటకట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మిషన్లు ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు 10 నుంచి 15 లక్షలు ఇస్తున్నారు. దాదాపు




35 మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటున్నారు. కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నది ఎవరనేది ప్రభుత్వం తేల్చాలి. గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా? బిఆర్ఎస్ హయాంలో జిల్లాకో నీరా కేంద్రం పెట్టాలని భావించాం. హైదరాబాద్ నగర నడిబొడ్డున నీరా కేఫ్ పెట్టి కులవృత్తిని కాపాడాం. కల్లు కంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం. మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తాం. వైన్ షాపులు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఇస్తాం అని ప్రకటించారు. నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపై నిషేధం విధించారు. 60 మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు. లక్షలు, లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో గీత చెట్లు– ఉన్నాయి. కల్లు కంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా ఉంటు–ంది. తాము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి, కల్లు కంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. అలాగే తాటి చెట్లు– నరికిన వారిపై కేసులు పెట్టాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. 34 శాతం రిజర్వేషన్లపై 2013లో కాంగ్రెస్ పార్టీ కోర్టుకు అఫిడవిట్ ఇచ్చి, ఈసారికి మాత్రమే బీసీ రిజర్వేషన్లు అని చెప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మూలంగానే ఏపీ, తెలంగాణలో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నట్లు– తెలిపారు. బీసీలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల రేవంత్ రెడ్డి. ఎప్పుడూ సానుకూలంగా లేరన్నారు. 2018లో మహారాష్ట్రలో ఆర్డినెన్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్తే నామినేషన్లు తర్వాత కోర్టు తీర్పు ద్వారా ఎన్నికలు ఆగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతోనే బీసీలకు గతంలో రిజర్వేషన్లు రాలేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లి కేంద్రంపై పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చి ఎన్నికలు నిర్వహించాలని భిక్షమయ్య గౌడ్ చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం పర్యటన సందర్భంగా గౌడన్నలకు ఇస్తామన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసిన శ్రీకాంత్ అనే యువకుడిని కొట్టించారన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. శ్రీకాంత్‌పై జరిగిన దాడికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. కల్లు అనేది ప్రకృతి పానీయమని,

అలాంటి కల్లుని నిషేధించాలని ప్రభుత్వం చూస్తోందని కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. కల్తీ కల్లును కచ్చితంగా అరికట్టాలి. కానీ ఆ పేరుతో కల్లును నిషేదిస్తే ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అని ఆయన హెచ్చరిం చారు. కల్లు మందువాలు, కల్లు గీత కార్మికుల జోలికి వస్తే రాజకీయంగా సంగతి తెలుస్తా మన్నారు. కల్లుగీత కార్మికులకు 25 శాతం వైన్ షాపులు కేటాయిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని దుయ్యబట్టారు. కల్లుగీత కార్మికులను దొంగల్లా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, గీత కార్మికుల ఉసురు ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుందన్నారు. నీరా కేఫ్‌ను హైదరాబాద్ నగరంలో పెడితే కాంగ్రెస్ వచ్చాక ఆగం చేసిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గట్టు– రాంచందర్ రావు, నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎపిలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రాబోయే నాలుగు రోజులపాటు– పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణా, అల్లూరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోనూ వానలు పడతాయని చెప్పారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు వచ్చాక.. జూన్‌లో తొలకరి వర్షాలకు చాలా మంది రైతులు విత్తనాలు నాటారు. ఇప్పటి వరకు 10లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగులోకి వచ్చాయి. కానీ మొన్నటి దాకా రుతుపవనాలు మందగించడంతో మెట్ట పంటలకు నీటి తడులు అందక పైర్లు ఎండుముఖం పట్టి రైతులు సతమతమవుతున్నారు. ఈ తరుణంలో ఉపరితల ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో రుతుపవనాల్లో కదలిక వచ్చి.. గత నాలుగైదు రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు పడుతున్నాయి. దీంతో పైర్లన్నీ జీవం పోసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పత్తి, వేరుశనగ, కంది, మినుము, పెసర, చిరుధాన్యాల పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు చెప్తున్నారు. చాలా రోజుల తర్వాత వర్షాలు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో సాగు చేయాల్సిన మిగిలిన విస్తీర్ణంలో పంటలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలకు నీరు చేరడంతో కృష్ణా, గోదావరి డెల్టాలోని ఆయకట్టుకు ఇరిగేషన్‌శాఖ కాలువల ద్వారా నీరు విడుదల చేసింది. దీంతో వరి సాగు ముమ్మరంగా జరుగుతోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: నష్టాలను వీడి దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. విశ్లేషకుల అంచనాలను మించి త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. దీంతో రెండ్రోజుల వరుస నష్టాల తర్వాత సూచీలు బయటపడ్డాయి. మరోవైపు రికార్డు త్రైమాసిక ఫలితాలను ప్రకటించినప్పటికీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ ఉదయం 81,918.53 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,757.73) స్వల్ప లాభాల్లో ప్రారంభమై వెంటనే నష్టాల్లోకి జారుకుంది. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో
82,274.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 442.61 పాయింట్ల లాభంతో 82,200.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 122.30 పాయింట్ల లాభంతో 25,090.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.30గా ఉంది.

## హెచ్‌సిఎ అక్రమాల్లో కెటిఆర్, కవిత

హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల్లో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రమేయముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. పదేళ్లుగా రాష్ట్రంలోని క్రికెట్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారని.. చాలా మందికి క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీ–ఆర్, కవితతో పాటు హెచ్‌సీఏ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సంపత్‌కుమార్‌ను తక్షణమే విచారించాలి. వారి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు అన్యాయం జరిగింది. సమ్మర్ క్యాంపులను ఉచితంగా నిర్వహించాలి. కానీ డబ్బులు తీసుకున్నారు. దానికి మా వద్ద ఆధారాలున్నాయి. ఆ డబ్బంతా ఎక్కడికి పోయింది. అవకాశాల కోసం తెలంగాణ క్రికెటర్లు ఎదురుచూస్తున్నారు. హెచ్‌సీఏలో జరిగిన అక్రమాల వివరాలను సీఐడీ, ఈడీకి అందజేస్తాం. హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేయాలి. హెచ్‌సీఏ ఎన్నికపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. క్రికెట్‌తో సంబంధం లేని జగన్మోహన్‌రావు ఎలా అధ్యక్షుడు అయ్యారు?ఆయన వెనుక కేటీ–ఆర్, కవిత ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎలా ఓట్లు– వేస్తారు?ఐపీఎస్ అధికారి సజ్జనార్ కూడా ఎన్నికల్లో పాల్గొన్నారు. 155 క్రికెట్ అసోసియేషన్లు యాక్టివ్‌లో లేవు. అలాంటి వాటికి ఎన్నికలు ఎలా నిర్వహించారు?వెంటనే ఎన్నికలు రద్దు చేసి క్లబ్బులను ప్రక్షాళన చేయాలని గురువారెడ్డి డిమాండ్ చేశారు.

## చీదరించుకునేలా రాజకీయ నేతల భాష

నల్లగొండ: రాజకీయ నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించు కుంటున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని సూచించారు. తద్వారా తమ గౌరవాన్ని నిలుపుకోవాలని చెప్పారు. నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో గుత్తా మీడియాతో మాట్లాడారు. నాయకులు ఇప్పటికైనా తమ భాషను మార్చుకోవాలన్నారు. ఇటీవలి కాలంలో రాజకీయ నాయకులు మాట్లాడే భాషపై గుత్తా సుఖేందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని, ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని, మాటల ద్వారా గౌరవాన్ని నిలుపు కోవాలని సూచించారు. నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించుకుంటున్నారని, అందువల్ల నాయకులు భాష మార్చుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. మీడియా సమావేశంలో రాజకీయ నాయకుల భాషపై మాత్రమే కాదు ఉచిత పథకాలు, అవినీతి, బనకచర్ల ప్రాజెక్టు, సాగర్ ఎడమ కాలువ లాంటి తదితర విషయాలపై స్పందించారు. ఉచిత పథకాలు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఉచితాలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ నలిగిపోతుంది. అధికారుల అవినీతి పెరిగిపోయింది. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో పెరిగిన అవినీతిని నియంత్రించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకు పెరిగిపోతోంది. ఎన్నికల ఖర్చుల నియంత్రణ లేకపోవడమే ఈ అవినీతి పెరుగుదలకు ప్రధాన కారణం. ఈ విషయంలో సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నేతల మధ్య పరస్పర దాడులు సరికాదు.

# విపక్షంగా విఫలం అవుతోన్న కాంగ్రెస్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది.

నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢి నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్దతులు ,రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండింగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ ఆంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి. అయితే, ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. నిజానికి ఈ సమస్యలను ఏదో ఒకరూపంలో చర్చించి, సమాధానాలు రాబట్టవచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో వాటిని కొనసాగించడం ద్వారాను సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అలా చేయడం లేదు. కేవలం రచ్చచేయడం ద్వారా వార్తల్లోకి ఎక్కాలని చూస్తోంది. ప్రజలు ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా ఎజెండాను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ ప్రతిసారీ విఫలం అవుతోంది. పార్లెంట్ లోపలా,బయటా విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోంది. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ వెనుకబడుతున్నారు. దీనికి కారణం స్పష్టమైన విధానాలు. నాయకత్వ లోపాలే కారణంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు అనగానే ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్న ఆలోచనలు చేయాలి. పార్లమెంటులో ఎలా చర్చిస్తే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చన్న వ్యూహం ఉండాలి. ఇలాంటి వ్యూహాలు లేకపోవడం వల్లనే కాంగ్రెస్ కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమవుతోంది. అలాగే యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. సమస్యలు ఎదురైనప్పుడు సత్తా చాటాలి. అందుకు పార్లమెంట్ మంచి వేదిక. ముందుతరం కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన విధానాలు ఏమిటి? ఇప్పుడు ఆ పార్టీ యువ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే

జవాబు లభించగలదు. ప్రధానంగా ఓ 20 రోజుల పాటు జరిగే పార్లమెంటులో ఏయే అంశాలు చర్చించాలి, ఎలా చర్చించాలి అనే ప్రణాళిక ఉండాలి. కానీ అలా జరగడంలేదు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు ఎలాగూ లేవు. కనీసం ఇతర సీనియర్ నేతలతో చర్చించి, పార్లమెంట్ వ్యూహం అనుసరించాలి. అదీ చేయడం లేదు. ఈ కారణంగా మెజారిటీ ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. నెహ్రూ,ఇందిరాగాంధీ అనుసరించిన విధానాలను కూడా రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, పోకడలను ఆకళింపు చేసుకొని అందుకు అనుగుణంగా పార్టీకి దిశానిర్దేశం చేయడంలో రాహుల్‌గాంధీ విఫలం అవుతున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణం గా వ్యూహ రచన చేస్తూ పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపిస్తున్నారు. సమస్య ఏదైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అలాంటప్పుడు సమస్యను ఎలా, ఎప్పుడు చర్చించాలన్న వివేచన చేసుకోవాలి. అదేపనిగా వాయిదా తీర్మానాలు ఇవ్వడం, వాటిని స్పీకర్ తిరస్కరించడం షరామామూలుగా జరిగే ప్రక్రియ. అలాకాకుండా సమస్యలను గుర్తించి, వాటిపై అధ్యయనం చేసి, నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టాలి. అలా చేయడంలో కాంగ్రెస్, దానిని అనుసరిస్తున్న ఇతర పార్టీలుకూడా విఫలం అవుతున్నాయి. తక్షణ చర్చ అన్నది దేశంలో కొంపలు అంటుకుంటే తప్ప జరగదు. ఈ మాత్రం కూడా తెలియని వారు మన నేతులగా ఉండడం దేశం చేసుకున్న దౌర్భాగ్యం. పార్లమెంట్ సమయాన్ని వృధా చేయకుండా సమస్యలను చర్చించేలా చేస్తే తప్ప ప్రజలు నమ్మరు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? ఎన్నికల్లో ఆయన విజయాలు అందుకోవడానికి కారణం ఏమిటి? అని అధ్యయనం చేయకుండా కాలం చెల్లిన నినాదాలను అందిపుచ్చుకోవడం అవివేకం అవుతుంది. అందుకే భారతీయ జనతా పార్టీ మెజారిటీ ప్రజలకు చేరువ అవుతుండగా, కాంగ్రెస్ పార్టీ దూరమవుతోంది. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా, యువతరం మనోభావాలతో పొంతన లేకుండా రాహుల్‌గాంధీ ఆలోచనలు ఉండటం కాంగ్రెస్ పార్టీకి శాపంగా పరిణమిస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోతోంది. ప్రజల సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా పోతోంది. దీనికి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పక తప్పదు.

# సాంఘిక సంక్షేమ మంత్రికి వినతి పత్రం అందజేత..!




## గురుకుల కళాశాలకు అదనపు గదులు కేటాయించాలి..!

**వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని వినతి**

**మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలి**

**త్వరలో గదుల నిర్మాణం చేపడతాం.. మంత్రి**

**నందికొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి జులై 21**

– ఉమ్మడి జిల్లాలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న గురుకుల కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు అదనపు గదులు మరుగుదొడ్లు మరియు వాటర్ ప్లాంట్ కు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి వినతి పత్రం అందజేసినట్లు తల్లిదండ్రులు నల్లమల్ల స్వాములు, వాడాల శేషు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం కొత్తపల్లె మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పర్యటిస్తున్న మంత్రిని గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ,కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో గురుకుల కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, అంతేగాక దేశవ్యాప్తంగా నిర్వహించే జేఈఈ మెయిన్స్, నీట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న చిన్నటేకూరు బాలుర గురుకుల కళాశాల విద్యార్థులకు అదనపు గదులు, మరుగుదొడ్లు ,వాటర్ ప్లాంట్ మరియు సరైన మౌలిక వసతి మరియు సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పాణ్యం శాసనసభ సభ్యురాలు గౌరు చరిత అదనపు గదుల నిర్మాణం కోసం తమకు లెటర్ ఇచ్చారని త్వరలో యుద్ధ ప్రాతిపదికన గదుల నిర్మాణం చేపడతామన్నారు.జిల్లాలో బాలుర , బాలికల వసతి గృహాల్లో 9 కోట్ల 50 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో మరియు వసతి గృహాలలో సన్న బియ్యంతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని తల్లిదండ్రులకు మంత్రి తెలిపారు.



# విపక్షంగా విఫలం అవుతోన్న కాంగ్రెస్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది.

నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢి నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్దతులు ,రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండింగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ ఆంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి. అయితే, ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. నిజానికి ఈ సమస్యలను ఏదో ఒకరూపంలో చర్చించి, సమాధానాలు రాబట్టవచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో వాటిని కొనసాగించడం ద్వారాను సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అలా చేయడం లేదు. కేవలం రచ్చచేయడం ద్వారా వార్తల్లోకి ఎక్కాలని చూస్తోంది. ప్రజలు ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా ఎజెండాను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ ప్రతిసారీ విఫలం అవుతోంది. పార్లెంట్ లోపలా,బయటా విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోంది. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ వెనుకబడుతున్నారు. దీనికి కారణం స్పష్టమైన విధానాలు. నాయకత్వ లోపాలే కారణంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు అనగానే ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్న ఆలోచనలు చేయాలి. పార్లమెంటులో ఎలా చర్చిస్తే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చన్న వ్యూహం ఉండాలి. ఇలాంటి వ్యూహాలు లేకపోవడం వల్లనే కాంగ్రెస్ కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమవుతోంది. అలాగే యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. సమస్యలు ఎదురైనప్పుడు సత్తా చాటాలి. అందుకు పార్లమెంట్ మంచి వేదిక. ముందుతరం కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన విధానాలు ఏమిటి? ఇప్పుడు ఆ పార్టీ యువ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే

జవాబు లభించగలదు. ప్రధానంగా ఓ 20 రోజుల పాటు జరిగే పార్లమెంటులో ఏయే అంశాలు చర్చించాలి, ఎలా చర్చించాలి అనే ప్రణాళిక ఉండాలి. కానీ అలా జరగడంలేదు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు ఎలాగూ లేవు. కనీసం ఇతర సీనియర్ నేతలతో చర్చించి, పార్లమెంట్ వ్యూహం అనుసరించాలి. అదీ చేయడం లేదు. ఈ కారణంగా మెజారిటీ ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. నెహ్రూ,ఇందిరాగాంధీ అనుసరించిన విధానాలను కూడా రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, పోకడలను ఆకళింపు చేసుకొని అందుకు అనుగుణంగా పార్టీకి దిశానిర్దేశం చేయడంలో రాహుల్‌గాంధీ విఫలం అవుతున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణం గా వ్యూహ రచన చేస్తూ పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపిస్తున్నారు. సమస్య ఏదైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అలాంటప్పుడు సమస్యను ఎలా, ఎప్పుడు చర్చించాలన్న వివేచన చేసుకోవాలి. అదేపనిగా వాయిదా తీర్మానాలు ఇవ్వడం, వాటిని స్పీకర్ తిరస్కరించడం షరామామూలుగా జరిగే ప్రక్రియ. అలాకాకుండా సమస్యలను గుర్తించి, వాటిపై అధ్యయనం చేసి, నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టాలి.

అలా చేయడంలో కాంగ్రెస్, దానిని అనుసరిస్తున్న ఇతర పార్టీలుకూడా విఫలం అవుతున్నాయి. తక్షణ చర్చ అన్నది దేశంలో కొంపలు అంటుకుంటే తప్ప జరగదు. ఈ మాత్రం కూడా తెలియని వారు మన నేతులగా ఉండడం దేశం చేసుకున్న దౌర్భాగ్యం. పార్లమెంట్ సమయాన్ని వృధా చేయకుండా సమస్యలను చర్చించేలా చేస్తు తప్ప ప్రజలు నమ్మరు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? ఎన్నికల్లో ఆయన విజయాలు అందుకోవడానికి కారణం ఏమిటి? అని అధ్యయనం చేయకుండా కాలం చెల్లిన నినాదాలను అందిపుచ్చుకోవడం అవివేకం అవుతుంది. అందుకే భారతీయ జనతా పార్టీ మెజారిటీ ప్రజలకు చేరువ అవుతుండగా, కాంగ్రెస్ పార్టీ దూరమవుతోంది. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా, యువతరం మనోభావాలతో పొంతన లేకుండా రాహుల్‌గాంధీ ఆలోచనలు ఉండటం కాంగ్రెస్ పార్టీకి శాపంగా పరిణమిస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోతోంది. ప్రజల సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా పోతోంది. దీనికి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పక తప్పదు.

# ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలి ... సిఐటియు



**అంగన్వాడీలకు కనీస వేతనం రూ: 26, 000 చెల్లించాలి**

**సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ధర్నా**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జులై 21 -:**

ఎఫ్.ఆర్.ఎస్ యాప్ లను రద్దుచేసి అంగన్వాడీ కార్యకర్తల పైన పని భారమును తగ్గించాలని ప్రభుత్వాన్ని సిఐటియు ,మాజీ ప్రస్తుత జిల్లా నాయకులు ఎం .నాగేశ్వరావు, టి .గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరలక్ష్మి అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా సిఐటియు మాజీ నాయకులు ఎం. నాగేశ్వరరావు ,సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు మాదారు బీ మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ వేతనాలను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26,000 వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, మరియు బాలింతలకు పిల్లలకు అందిస్తున్న సరుకులు పోషణ బాల సంజీవిని యాప్ ద్వారా ఇవ్వాలని నిర్ణయించారని, బియ్యం, బ్యాళ్లు,గుడ్లు అన్ని ఒకేసారి రావడం లేదని ప్రభుత్వం ఒకేసారి ఇవ్వడం లేదని వారు తెలిపారు .ఈ సరుకులు అంగన్వాడి వర్కర్స్ కు లబ్ధిదారులు తీసుకోవడానికి సరుకులు తీసుకోవడానికి వచ్చినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయకపోవడం, నెట్టు సిగ్నల్ లేకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడంతో అంగన్వాడీలు విస్కీ పోవాల్సి వస్తుందని తెలిపారు. రెండు ,మూడు గంటల కూర్చొని ఇవ్వాలన్న సరుకులు ఇవ్వలేని పరిస్థితిలో లబ్ధిదారులు అంగన్వాడీలు మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. అంగన్వాడీలకు 2002లో ఫోన్లు ఇచ్చారని అవి సక్రమంగా పని చేయకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.కావున ప్రభుత్వం వెంటనే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలి సమాన పనికి సమాన వేతనం అంగన్వాడీలకు చెల్లించాలని లేని పక్షంలో ఆందోళన త్రీవతరం చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పద్మ, శైలజ,లక్ష్మి, , ప్రసన్న,సుబ్బమ్మ, సరస్వతి,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో గొంతు నొక్కారు

**మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు**

**ఏక పక్షంగా సమావేశాలు తీరు**

**విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ**

న్యూఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు లోక్‌సభ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వం లోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా లోక్‌సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ..

వారు ఈ విధంగా చేయడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో చర్చలు మొదలవగానే ప్రధాని మోదీ అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విషయాల్లో తమకు అనుకూలంగా ఉండే కొత్త విధానాలను సృష్టించుకుంటోందని దుయ్యబట్టారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయిన అనంతరం ఆపరేషన్ సిందూర్’తో పాటు– పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభ లో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష ఎంపీలు నిరసనను విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను కొంతసేపు వాయిదా వేశారు. రాజ్యసభలో చర్చలు కొనసాగాయి. ఈ సందర్భంగా లోక్ సభలో తీవ్ర గందరగోళం కొనసాగింది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. అలాగే, వాయిదా తీర్మానాలపై చర్చించాలని కోరారు. దానికి స్పీకర్ ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు లోక్ సభలో నిరసన వ్యక్తం చేశాయి. దీంతో రెండుసార్లు లోక్ సభ వాయిదా పడింది. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. లోక్ సభలో విపక్షాలకు కూడా మాట్లాడ టానికి అవకాశం ఉండాలి అని డిమాండ్ చేశారు. సభలో నేను రెండు విషయాలు చెప్పాలనుకున్నాను.. రక్షణ మంత్రి, ఇతరులు మాట్లాడతారు..

కానీ, విపక్ష నేతగా నాకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. మరోవైపు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు సిద్ధమా అని సవాల్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధంగా ఉంటే, సభలో మాట్లాడటానికి మాకెందుకు అవకాశం ఇవ్వలేదు అని ప్రశ్నించింది. విపక్ష నేతగా రాహుల్‌కు అవకాశం ఇచ్చి ఉండాల్సింది అని పేర్కొన్నారు. చర్చ జరపడానికి సిద్ధంగా ఉంటే విపక్షాల గొంతు ఎందుకు నొక్కుతున్నారని ప్రియాంక గాంధీ అడిగారు.

# విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు

న్యూఢిల్లీ:స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తున్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని ఆయన అన్నారు. బాంబులు, తుపాకుల ముందు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని,

పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు–పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటు–ందని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్షాకాల సమావేశాన్ని ప్రధాని మోదీ జాతీయ గర్వంతో నిండిన విజయోత్సవ సమావేశంగా అభివర్ణించారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర, 'ఆపరేషన్ సిందూర్ ' గురించి ప్రధాని ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ సైనికుల సత్తా చూశాం. అందులో వందశాతం లక్ష్యాలను సాధించాం. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసింది. ఈ మధ్య కాలంలో నేను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడు తున్నారు. మన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోంది దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిది. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మోదీ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తు చేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని అన్నారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఐక్యత చాలా అవసరమని.. ఎంపీలు, రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశానికి చాలా గర్వకారణంగా నిలవబోతున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మన మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం. అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధార పడ్డాయని తెలిపారు. ఈసారి పడిన వర్షాలు వ్యవసాయానికి ఊతమిస్తాయి. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంతరిక్షంలో కొత్త చరిత్ర సృష్టించామని.. ఐఎస్ఎస్ లో మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. భారత సైనిక పాటవాలను ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయి.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి బుట్టా రేణుక గారిని,పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారిని, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ బుట్టా ప్రతుల్ గారిని ఘన సన్మానం



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జులై 20 ఆదివారం స్థానిక వై ఆర్ సి పి పార్టీ కార్యాలయం లో అట్టహాసంగా కృతజ్ఞత సభ నిర్వహించిన వెంకటాపురం బోయ బజారి,బోయ రాజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో 20-07-2025న పట్టణంలోని పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభ అట్టహాసంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక గారిని, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారిని, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారిని పట్టణంలోని బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటాపురం బజారి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోయరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పార్టీ జెండాలతో, భారీ గజమాలతో, శబ్ద బాండ్లతో, కార్యకర్తల హర్షధ్వానాల మధ్య జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ "మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆశయాలను పునరుద్ధాటించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు న్యాయం చేయడంలో చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారు. 2014లో నన్ను పార్లమెంటు సభ్యురాలిగా అభ్యర్థి చేయడం, 2024లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా బీసీలపై ఆయనకు ఉన్న విశ్వాసాన్ని మరోసారి నిరూపించారు. పార్టీ నిర్మాణానికి నిరంతరం అంకితంగా పనిచేస్తున్న వెంకటాపురం బజారి గారిని పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా, బోయరాజు గారిని పట్టణ యువజన అధ్యక్షుడిగా నియమించడం పట్ల నాకు ఎంతో ఆనందంగా ఉంది. వీరు బీసీ సామాజిక వర్గాన్ని, యువతను ఐక్యంగా చేర్చి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తారని నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు. అంతేగాక, పార్టీ సీనియర్ నేత శ్రీ బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ "ఎమ్మిగనూరులో పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి బీసీ కార్యకర్త పాత్ర అపూర్వం. పార్టీకి అంకితంగా పనిచేస్తున్న నాయకులను గుర్తించి సముచిత పదవులు కట్టబెడుతున్నాం. ఈ బాధ్యతలు కేవలం గౌరవానికి మాత్రమే కాకుండా, కార్యకర్తల ఆత్మీయతకు ప్రతీకగా భావించాలి" అని తెలిపారు. రాష్ట్ర యువజన విభాగం శ్రీ బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ "వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువతకు భవిష్యత్ ఆశావహ దిశను చూపుతోంది. యువత పార్టీతో ముందుకు వస్తే, సమాజం మారుతుంది. బోయరాజు బజారి తనయుల్లాంటి వారే. పార్టీ సేవలో వీరి పాత్ర మరింత విస్తరించాలి. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో వీరు స్ఫూర్తిదాయకంగా మారాలి" అని అన్నారు. పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటాపురం బజారి మాట్లాడుతూ "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల మాకు ఉన్న నిబద్ధతను గుర్తించి నన్ను పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించిన బుట్టా రేణుక గారికి, శివ నీలకంఠ గారికి, ప్రతుల్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎల్లప్పుడూ పార్టీ కోసం పనిచేసే సంకల్పంతో ముందుకు సాగుతాను. బీసీ సామాజిక వర్గం కోసం, కార్యకర్తల కోసం అంకితంగా పనిచేస్తాను" అని స్పష్టం చేశారు. పట్టణ యువజన అధ్యక్షుడు బోయ రాజు మాట్లాడుతూ "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం గత కొన్ని సంవత్సరాలుగా యువతతో కలిసి పనిచేస్తున్నాను. ఈ పదవి నాకు మరింత బాధ్యతను కల్పించింది. పార్టీ విజయానికి కృషి చేస్తాను. బుట్టా రేణుక గారిని ఎమ్మెల్యేగా గెలిపించడం నా ప్రధాన లక్ష్యంగా తీసుకుంటాను" అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఎమ్మిగనూరులో తిరుగులేని శక్తిగా నిలబెట్టేందుకు పనిచేస్తాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై, నాయకుల పట్ల తమ మద్దతు చాటారు. సభ మొత్తం ఆత్మీయతతో, సంఘీభావంతో నిండినదిగా సాగింది.



# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం

**మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ఏక వచనం తో మాట్లాడటం మానుకొని అభివృద్ధి చేసి చూపండి అని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి గారికి హితువు పలికన శ్రీమతి బుట్టా రేణుక గారు.**

తేదీన ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ ఎంపీగా,ఎమ్మెల్యేగా,ముఖ్యమంత్రిగా, చేసిన మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ఏకవచనంతో మాట్లాడేటప్పుడు మనస్థాయి ఏమో తెలుసుకోవాలని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి గారిని ప్రశ్నించారు. ఒక ఉన్నత స్థాయి వ్యక్తిపై ఆరోపణలు మానుకొని అభివృద్ధి చేసి చూపించాలని,ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో నీటి స్టోరేజ్ కొరకు గోనెగండ్ల గాజులదిన్నె ప్రాజెక్ట్ ను ఒక మీటర్ ఎత్తు పెంచి, సాగు తాగునీరుకి ఉపయోగపడేలా అభివృద్ధి దిశగా మా ప్రభుత్వం తీసుకొచ్చింది ,గత టిడిపి ప్రభుత్వంలో ఏపీఐఏసి స్కీం జీవో వచ్చిన కూడా మా ప్రభుత్వంలో తాగునీటి కోసం ఇంటింటి కొలాయి స్కీమును పూర్తి అయ్యే దిశగా తీసుకొచ్చాం అలాంటి పనులు మీరు పూర్తిచేయాలి



రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డిమాండ్ల పత్రం ప్రాజెక్టు అధికారి రాజేష్ గారికి ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో నాగేశ్వరమ్మ గ్రేష్ అమ్మ మేరీ అరుణ పద్మ మున్ని భాగ్యమ్మ లక్ష్మీదేవి సునీ తా ఉర్వదేవి సుమిత్ర కుసుమ కుమారి వర్కర్లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

## టీడీపీ నాయకులు మాండ్ర, గౌరు.

## నందికొట్కూరు సొసైటీ చైర్మన్ గా మూర్తు జావలి ప్రమాణస్వీకారం.

**ఉత్తేజిత ప్రతినిధి.నందికొట్కూరు : జూలై 21**



రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నాయకులు నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి లు అన్నారు.సోమవారం నందికొట్కూరు సహకార సంఘం సొసైటీ చైర్మన్ ఎస్. ముర్తుజావలి, సభ్యులుగా కె.మద్దిలేటి, బి. నారాయణ, మిడ్తూరు మండలంలోని పీరాసాహెబ్ పేట సహకార సంఘం సొసైటీ చైర్మన్ ఆర్.వెంకటేశ్వరరెడ్డి, సభ్యులుగా ధనుంజయరెడ్డి, డి. అబ్దుల్లాలు, కొత్త పల్లి మండలం నాగంపల్లి సొసైటీ చైర్మన్ బీసక్కగారి నాగేశ్వరావు, సభ్యులు గా రాధాకృష్ణ రెడ్డి, జె. హుసేన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకులు నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాండ్ర శివానంద రెడ్డి,గౌరు వెంకట రెడ్డి లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. సామాన్య కార్యకర్తకు సమూచిత స్థానం పదవులు దక్కుతాయాన్నారు.వైసీపీ ప్రభుత్వపాలనలో వ్యవసాయ పరపతి సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులను అందించకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టిందన్నారు. సకాలంలో సాగునీరు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు.వైసీపీ పాలనలో తెలుగుదేశం కార్యకర్తలను నాయకులను భయభ్రాంతులకు గురిచేశారు. ఎన్నో కేసులు పెట్టారు. ఎన్నో ఇబ్బందులు సృష్టించారు. 2024 వైసీపీ కంచుకోటను బద్దలుకొట్టి టీడీపీ విజయకేతనం వేగరవేసి 20ఏళ్ళ చరిత్రను తిరగ రాశామని అన్నారు.పగిద్యాల మండలంలో టీడీపీ కి అత్యధిక మెజార్టీ రావడానికి కార్యకర్తల కృషి, పట్టుదలే కారణమన్నారు.టీడీపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమం లో నందికొట్కూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు దేవళ్ల మురళీ, కౌన్సిలర్లు భాస్కర్ రెడ్డి, ధర్మారెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు షకీల్ అహమ్మద్, టీడీపీ మహిళా నాయకురాలు వనజ, మీనాక్షి దేవి, అనురాధ, టీడీపీ నాయకులు మోహన్ రెడ్డి, సౌదీ చాంద్, మల్లికార్జున రెడ్డి, వేణుగోపాల్, సొసైటీ సీఈఓ రబ్బానీ, పాల్గొన్నారు.

# తట్టే మల్లమ్మ మృతి పట్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సంతాపం

**ఎమ్మిగనూరు, జూలై 21**



:ఎమ్మిగనూరు పట్టణంలోని 5వ వార్డుకు చెందిన తట్టే వీరేష్ గారి తల్లి తట్టే శ్రీమతి మల్లమ్మ గారు ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కన్నుమూసిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ వార్త తెలుసుకున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు తన ఆదేశాల మేరకు పార్టీ నాయకులను బాధిత కుటుంబాన్ని పరామర్శించమని సూచించారు. ఈ నేపథ్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ కామర్తి నాగేశప్ప గారు, చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్ గారు,జిల్లా భూత్ కమిటీ కార్యదర్శి మోనే నారాయణ గారు,పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షులు నాగేంద్ర గారు,పట్టణ కార్యవర్గ సభ్యులు చంద్ర గారు,బుట్టా ఈరన్న గారు,5వ వార్డు నాయకులు కనకే నాగరాజు గారు, మోనే హర్షవర్ధన్ గారు, కుర్ని అభివృద్ధి మండలి సభ్యులు కోడిగంటి వీరేష్ గారు తదితరులు మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పేదరికం, వైద్య సౌకర్యాల లేమి ఇంకా ఎన్నో కుటుంబాలను నిలువనల్లే ముంచుతున్నాయి. ఇటువంటి సందర్భాల్లో పార్టీ బాధిత కుటుంబానికి అండగా ఉంటుంది. తట్టే మల్లమ్మ గారి కుటుంబానికి మేమంతా తోడుగా నిలుస్తాం" అని తెలిపారు.

# పేద ప్రజల ప్రక్షాళన నిలిచే పార్టీ వైఎస్ఆర్సిపి: ఆదిమూలపు సతీష్



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జులై 21**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడే పరిస్థితిలో లేదని, రాష్ట్రవ్యాప్తంగా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని కోడుమూరు వైయస్సార్సీపి ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. సోమవారం సి.బెళగల్ గ్రామ పంచాయతీ నందు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్ఆర్సిపి పార్టీ దేనని, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సూపర్ సిక్స్ పథకాలు నెరవేర్చామని ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన చేస్తుందని, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నా రాజకీయ గురువు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సారధ్యంలో ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తకు అండగా ఉంటానని, నా వెంట నడిచిన కార్యకర్తల చేయి విడవనని తెలిపారు. తనకు సహకరించిన ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటానని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో చోటు చేసుకున్న అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను బాబు ష్యూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజల పక్షాన నిలిచే పార్టీ వైఎస్ఆర్సిపి అని, అభివృద్ధి జరిగేది రాష్ట్రంలో ఒక వైఎస్ఆర్సిపి తోనే అని ఆయన తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు, ఏడాదికి మూడు సిలిండర్లు, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేస్తుందని, డైవర్షన్ పాలిటిక్స్లో చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడని తెలిపారు. అనంతరం మాజీ ఏఎంసి డైరెక్టర్ ఎస్.ఎం భాష మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై దాడులు చేసి టిడిపి శ్రేణులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని, అందరి సహకారంతో రానున్న నాలుగు సంవత్సరాలలో మరల వైఎస్ఆర్సిపి విజయం సాధించి,

జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని తెలిపారు. గ్రామాలలో ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ ఎస్.ఎం భాష, సర్పంచులు పాండురంగన్న, ఇమ్మానియేల్, దస్తగిరి, వైస్ ఎంపీపీ రఘు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అనుబంధ నాయకులు నాగేశ్వర రెడ్డి, తులసి రెడ్డి, పులి రాజు, కోడుమూరు రైతు విభాగం అధ్యక్షుడు కంపాడు నరసింహులు, డాక్టర్ విన్ అధ్యక్షులు కో ఆప్షన్ మెంబర్ మొల్ల హారూన్, సి బెళగల్ మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు బొజ్జన్న, ఆర్టిఐ విభాగ అధ్యక్షులు నాగేష్, భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు అదనపు పనులు అదనపు సెల్ ఫోన్ యాప్ లను ఉపసంహరించాలి- సిఐటియు

**ఎమ్మిగనూరు : జులై 21**



అంగన్వాడీ టీచర్లకు అదన పనులను సెల్ ఫోన్ యాప్ లను సంహరించాలని, గర్భవతులు బాలింతలకు పౌష్టిక ఆహారము కోతబెట్టే ఎఫ్అర్ఎస్ ను రద్దు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు)ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కే శైలజ ఎస్ నాగలక్ష్మి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు ఎమ్మిగనూరు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ కు నాణ్యతలేని సెల్ ఫోన్లు ఇచ్చి గర్భవతులు బాలింతలు పిల్లలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వం పథకం పోషణ్ ట్రాకర్ రాష్ట్ర ప్రభుత్వం పథకం బాల సంజీవిని ఈ పేర్లతో యాప్ చేయాలని ఎఫ్ ఆర్ఎస్ చేయాలని వర్కర్లపై ఒత్తిడి చేయడం వల్ల నేడు చాలామంది వర్కర్లు అనారోగ్యానికి గురై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు పాత పద్ధతి ద్వారా రికార్డు నమోదు చేసి పౌష్టిక ఆహారం పంపిణీ చేయాలని సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నాణ్యతలేని సెల్ ఫోన్లు 90 శాతం పని చేయడం లేదని దీనివల్ల ఎఫ్ఆర్ఎస్ నమోదు కావడం లేదని ఫోటోలు రావడం లేదని ఐసిడిఎస్ అధికారులు గర్భవతులకు బాలింతలకు పిల్లలకు పంపిణీ చేసే పౌష్టిక ఆహారములు గుడ్లు బియ్యం ఆయిల్ కందిపప్పు కిట్లు తదితర వాటికి కోత కోయడం వల్ల లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోశం ట్రాకర్ యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాల సంజీవిని యాప్ల రద్దు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది కనీస వేతనం 26000 ఇస్తామని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని కానీ నేటికీ వేతనాలు పెంచకపోవడం చాలా అన్యాయం అన్నారు 42 రోజుల సమ్మె శిబిరంలో తెలుగుదేశం నాయకులు హామీలు ఇచ్చారని నేటికీ కూటమి ప్రభుత్వం వచ్చి 13 మాసాలు అవుతున్న అంగన్వాడి శ్రామిక మహిళల గురించి వేతనాలు గురించి విచారకరమన్నారు తక్షణమే పని భారం పెంచే యాప్లనురద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డిమాండ్ల పత్రం ప్రాజెక్టు అధికారి రాజేష్ కి ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో నాగేశ్వరమ్మ గ్రేష్ అమ్మ మేరీ అరుణ పద్మ మున్ని భాగ్యమ్మ లక్ష్మీదేవి సునీ తా ఉర్వదేవి సుమిత్ర కుసుమ కుమారి వర్కర్లు పాల్గొన్నారు

ఉత్తేజిత దినపత్రిక



# ఉదయాన్నే అస్సలు మంచిది కాదు..





మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది. అవేంటో తెలుసుకోండి. మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని ఉదయాన్నే తినడం అంత మంచిది కాదు. అలాంటి ఫుడ్స్, డ్రింక్స్ ఏంటో తెలుసుకోండి. బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.





పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే







మంచిది. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు.

ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

# అనాసపండుతో ఇలా ప్యాక్ వేస్తే..





అనాసపండు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సీ, యాంటీ ఆక్సీడెంట్లు, ఫైబర్ శరీర పనితీరును మెరుగుపరిచేందుకు తోడ్పడుతాయి. జీర్ణ శక్తిని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే మాంగనీసు ఎముకలకు బలాన్ని చేకూరుస్తుంది. పైనాపిల్ మన ఆరోగ్యానికే కాదు.. సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. అనాసపండులోని.. బ్రోమెలైన్ చర్మం వాపు, ఎరుపు, వాపు, చికాకును శాంతపరచడానికి తోడ్పడుతుంది. అనానపండు మన సౌందర్య పోషణకు ఎలా సహాయపడుతుందో, ఫైనాపిల్ ఫేస్ మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం. మెరిపిస్తుంది.. అనాసలో ఉండే విటమిన్ సి మరియు అమైనో యాసిడ్స్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పటుత్వం కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. తేమనందిస్తుంది.. శీతాకాలం చలికారణంగా.. చర్మం త్వరగా పొడిబారుతుంది. చర్మానికి తేమనందించడానికి ఫైనాపిల్ ఫేస్‌మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టీస్పూన్ల తేనె, రెండు టీస్పూన్ల ఓట్ మీల్ పౌడర్ మిక్స్ చేసి మెత్తని పేస్ట్‌లా తయారుచేయండి. ఈ మిశ్రమాన్ని మూఖానికి మాస్క్‌లా అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి.. తర్వత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత.. మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఓపెన్ పోర్స్ తగ్గాలంటే.. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టేబుల్ స్పూన్ల గట్టి పెరుగు, ఓట్ మీల్ పౌడర్ కలిపి మిక్స్ చేయండి. ఈ విశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ఓపెన్ పోర్స్ తగ్గుతాయి. మెరిసే చర్మం కోసం.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జు, రెండు టీస్పూన్ల జోజోబా ఆయిల్‌ను మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చర్మం మెరుస్తుంది.

# ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట..



స్ట్రెచ్ మార్క్స్ అనేవి కడుపుపై మాత్రమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల్లో వస్తాయి. వీటిని దూరం చేసే ఓ బెస్ట్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట.. ఇవి చర్మం పెద్దగా మారినప్పుడు వస్తుంటాయి. ముఖ్యంగా డెలివరీ అయిన వారు తమ మునుపటి శరీర ఆకృతికి తిరిగి వచ్చినప్పుడు వస్తాయి. మరి ఇలాంటి సమస్యకి దానిమ్మ నూనె పొగొడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ నూనెలో ఉన్న పోషకాలు ఏంటి. వీటి వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి. యాంటీ ఆక్సిడెంట్స్.. దానిమ్మ గింజల నూనెలో పాలిఫెనాల్స్, ఆంథోసైనిన్స్ సహా యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని వృద్ధాప్యం, హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. దీంతో మీ చర్మంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ఉన్న స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తాయి. కొల్లాజెన్.. కొల్లాజెన్ కూడా చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ పొమోగ్రనేట్ నూనె వాడడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని కనిపించేలా చేసి సాగిన గుర్తులని తగ్గిస్తుంది. కొత్త సమస్యలు రాకుండా సాయపడుతుంది.


కణ పునరుత్పత్తి.. పొమో గ్రేట్ ఆయిల్‌లో ప్యూనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఒమేగా 5 ఫ్యాటీ యాసిడ్‌గా పనిచేస్తుంది. ఈ ఆమ్లం కణాల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే, ఇది కొత్త కణాల ఏర్పాటుకి సాయపడుతుంది. ఇది సాగిన గుర్తులని తగ్గిస్తుంది. అందుకోసం సమస్య ఉన్న ప్రాంతంలో ఆయిల్‌కి సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయండి.

చర్మాన్ని హైడ్రేట్.. స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటే స్ట్రెచ్ మార్క్స్ త్వరగా తగ్గుతాయి. చర్మాన్ని హైడ్రేట్ చేయడంలో పొమోగ్రనేట్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఇది చర్మాన్ని పొడిగా మార్చదు. స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తుంది. ఎలా వాడాలి.. స్ట్రెచ్ మార్క్స్‌పై పొమోగ్రనేట్ ఆయిల్‌ని 4, 6 చుక్కల నూనె వేయాలి. తర్వాత సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయాలి. దీనిని రోజుకి రెండు సార్లు మసాజ్ చేయండి. దీంతో పాటు సమాన పరిమాణంలో రోజ్ జోజోబా ఆయిల్ కూడా కలపొచ్చు. ఈ మిశ్రమాన్ని స్ట్రెచ్ మార్క్స్ ప్లేస్‌లో అప్లై చేసి రాస్తే సమస్య త్వరగా తగ్గిస్తుంది.



తోటకూర గింజలు మన డైట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉండటమే కాదు, క్యాన్సర్‌కు కూడా చెక్ పడుతుంది..! తోటకూర ఆకుకూరల్లో రాణి. తోటకూరలో రక్తహీనతను దూరంలో చేసే ఐరన్, ఎముకలను దృఢంగా మార్చే, కండరాల అభివృద్ధికి సహాయపడే పొటాషియం, జింక్, కంటి ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వారానికి ఒకసారైనా తోటకూరను మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. తోటకూరే కాదు... తోటకూర గింజల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. తోటకూర

# ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే..



గింజలను అమరాంత్ సీడ్స్ అని కూడా పిలుస్తుంటారు. వీటిని చాలా చోట్ల.. అన్నంలానూ తింటూ ఉంటారు. ముఖ్యంగా అమెరికా, మెక్సికోలో ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. తోటకూర గింజల్లో.. విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రొటీన్ రిచ్ ఫుడ్స్... తోటకూర గింజల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది జంతు ప్రొటీన్‌లా క్వాలిటీగా ఉంటుంది. ఎదిగే పిల్లలకు ప్రొటీన్ చాలా అవసరం. ప్రొటీన్ కణజాలాలను నిర్మించడానికి, మరరమ్మత్తు చేయడానికి, ఎంజైమ్‌లు, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. కండర వ్యవస్థను దృఢంగా ఉంచడంలో ప్రొటీన్ల పాత్ర పోషిస్తుంది. ఎముకలు, కండరాలు, చర్మం, రక్తం పెరుగుదలకు ప్రొటీన్ అవసరం. శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ ప్రొటీన్ తోడ్పడుతుంది. అమరాంత్ సీడ్స్ గ్లూటెన్ ఫ్రీ. గ్రూటెన్ అలెర్జీ ఉన్నవారు దీన్ని ఆహారంగా తీసుకోవచ్చు.



గట్ ఆరోగ్యానికి మంచిది.. తోటకూర ఆకులు, గింజల్లోనూ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, పేగుల కదలికలు సక్రమంగా జరిగేలా చూసుకుంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు తోటకూర గింజలు ఆహారంగా తీసుకుంటే త్వరగా తగ్గుతుంది.

గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.. తోటకూర గింజల్లో.. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తోటకూర గింజల్లో.. స్టెరాల్స్, ఫైటోస్టెరాల్స్ ఉంటాయి. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటిలోని హై పొటాషియం కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తాయి.



యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. తోటకూర గింజల్లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని మంటను తగ్గిస్తాయి. శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. గుండె సమస్యలు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఈ అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.



క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది.. తోట కూర గింజల్లోని పెప్టైడ్‌లకు యాంటీఇన్ఫ్లమేషన్ గుణాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ నుంచి రక్షిస్తాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నారు. తోటకూర గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి.

# పిల్లల జుట్టు తెల్లబడిందా..?







వయస్సు పైబడిన తర్వాత.. జుట్టు తెల్లబడటం సర్వసాధారణమే. కానీ, ఈ రోజుల్లో స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు కూడా జుట్టు రాలడం, జుట్టు నెరవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడటం చిన్న విషయం కాదు. పోషకలోపం కారణంగానూ ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. జుట్టు మొదళ్లలో ఉండే.. మెలనోసైట్స్ పనితీరు మందగించినా జుట్టు తెల్లబడుతుంది. వంశపారంపర్యంగా పిల్లలకు తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంది. పిల్లలు విటమిన్ బి12 లోపం, థైరాయిడ్, ఒత్తిడి,అనీమియా వంటి అరోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. తెల్లవెంట్రుకలు వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో తెల్లజుట్టు సమస్యను దూరం చేయడానికి.. ప్రముఖ డాక్టర్ దీక్షా భావ్‌సర్ సావలియా, కొన్ని ఆయుర్వేద చిట్కాలను మనతో పంచుకున్నారు.

ఉసిరి.. ఉసిరి.. విటమిన్ సి స్టోర్ హౌస్, దీనిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మీ పిల్లల జుట్టు తెల్లబడితే.. ఉసిరి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వారి ఆహారంలో ఉసిరి చేర్చండి. తాజా ఉసిరికాయలు, పులియబెట్టిన ఉసిరి రోజూ ఇవ్వండి. మూడు గ్రాముల ఉసిరి పొడిని అర చెంచా నెయ్యిలో మిక్స్ చేసి ఇవ్వండి. గోరువెచ్చని నీళ్లలో ఉసిరి రసం వేసి ఇవ్వండి. మిఠాయి రూపంలో ఉసిరి ఇవ్వండి.మీ పిల్లల హెయిర్ ఆయిల్‌లో ఉసిరి ముక్కలు యాడ్ చేయండి.





నల్ల నువ్వులు.. నల్ల నువ్వులు మెలనిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది మెలనోసైట్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ పిల్లల డైట్‌లో నువ్వుల లడ్డూ ఇవ్వండి. నువ్వులలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది తలలో రక్తప్రసరణను మెరుగురపరచి, జుట్టు నెరిసిపోకుండా చేస్తుంది.

ఎండు ద్రాక్ష.. ఎండు ద్రాక్షలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో విటమిన్ సి కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. జుట్టుకు సరైన పోషణను అందిస్తుంది. హెయిర్ ఫాల్, నెరిసిన జుట్టు సమస్యకు చెక్ పెట్టడానికి ఎండుద్రాక్ష సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం 5 నానబెట్టిన ఎండుద్రాక్షను మీ పిల్లలకు ఇవ్వండి.

కరివేపాకు.. కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, బి12 ఉంటాయి. ఇవే కాకుండా, కరివేపాకులో ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. కరివేపాకులోని పోషకాలు హెయిర్ ఫాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, జుట్టు నెరిసిపోకుండా కాపాడుతుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. ఆవు నెయ్యి.. పిల్లల రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, హెయిర్ గ్రోత్ ప్రోత్సహించడానికి, తెల్లజుట్టుకు చెక్ పెట్టడానికి.. ఆవు నెయ్యి సహాయపడుతుంది. మీ పిల్లల డైట్‌లో ఆవు నెయ్యి.. చేర్చండి. ఇది మీ చిన్నారుల్లో జీర్ణశక్తిని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

# మార్పులు చేస్తే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..



మీ ఆహారంలో ఈ చిన్న మార్పులు చేస్తే.. షుగర్ ఎప్పుడూ కంట్రోల్‌లో ఉంటుంది..! దయాబెటిస్ ఒక్కసారి వస్తే.. జీవితాంతం దానితో సహజీవం చేయాల్సింది. మధుమేహాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం తప్పించి పూర్తిగా తగ్గించలేం. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీలు దెబ్బతినడం, చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం వంటి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవటం, వ్యాయామం చేయటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, బరువును అదుపులో ఉంచుకోవటం ద్వారా వీటి బారినపడకుండా కాపాడుకోవచ్చు. షుగర్ పేషెంట్స్ ముఖ్యంగా వారి ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. మీ ఆహారంలో రక్తంలో చక్కెర స్థాయిలు క్రంట్రోల్ ఉంచేవాటినే ఎంచుకోవాల్సి ఉంటుంది. మీ డైట్ చిన్న మార్పులు చేసుకుంటే.. పెద్ద వ్యత్యాసాలే కలిగిస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచే ఆ మార్పులు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

మనం వంట చేసే విధానం.. ఆహారంలోని పోషక విలువలను మారుస్తుంది. మీ షుగర్ పేషెంట్ అయితే.. వేయించిన ఆహారానికి బదులుగా, ఉడకబెట్టిన ఫుడ్స్ తినడానికే ప్రాధాన్యం ఇవ్వండి. ఆహారం వేయిస్తే.. దాన్నిలో పోషక విలువలు తగ్గుతాయి, క్యాలరీలు కూడా పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్ పోషకాలు సమృద్ధిగా ఉండే, క్యాలరీలు తక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.





ఫ్రూట్ జ్యూస్‌కు బదులు.. పండ్లు తినండి..

షుగర్ పేషెంట్స్ పండ్లు తినకూడదనే అపోహ చాలామందికి ఉంటుంది. అయితే, దయాబెటిక్స్ మితంగా పండ్లు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండ్లు ఎంచుకొని తినాలని అంటున్నారు. విటమిన్ సి సమృద్ధిగా ఉండే.. పండ్లు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు, కొందరు పండ్లు తినడానికి బదులు.. ఫ్రూట్ జ్యూస్‌లు తాగడానికే ఇష్టపడుతుంటారు. పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. అలాగే, ఒక గ్లాసు ఫ్రూట్ జ్యూస్ చేయడానికి ఎక్కువ పండ్లు అవసరపడతాయి. దీంతో షుగర్ ఇన్‌టేక్ పెరుగుతుంది. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. పండ్లు తినడమే బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు.





కుక్కీలు, చిప్స్ బదులు స్నాక్స్‌గా నట్స్.. చాలామంది స్నాక్స్ టైమ్‌లో కుక్కీస్, చిప్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే, వీటిలో చక్కెర, క్యాలరీలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు హాని చేస్తాయి. మీరు స్నాక్స్ టైమ్‌లో కుక్కీలు, ఫ్రైడ్ ఫుడ్స్‌కు బదులు.. నట్స్ తీసుకోండి. నట్స్, విత్తనాల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. మీ స్నాక్స్ టైమ్‌లో బాదం, వాల్‌నట్, వేరుశెనగ, పిస్తా వంటి నట్స్ తీసుకోండి. శుద్ధి చేసిన ధాన్యాల కంటే తృణధాన్యాలు మంచివి.. తృణధాన్యాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మధుమేహం ఉన్నవారు.. తృణధాన్యాలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉండటంతో పాటు గుండె సమస్యల ముప్పు కూడా తగుతుందని పరిశోధనలు పేర్కొన్నాయి. మీ ఆహారంలో వైట్ రైస్, మైదాకు బదులుగా బ్రౌన్ రౌస్, ఓట్స్, హోల్ వీట్, మిల్లెట్స్ వంటివి తీసుకోండి. ఇవి మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి.

# పిల్లల దత్తత ప్రక్రియ.. ఇక చాలా సులభం..

వరంగల్: పిల్లలు లేని దంపతులకు దత్తత ఒక వరంలాంటిదని, గతంలో సంక్లిష్టంగా ఉన్న దత్తత ప్రక్రియను ప్రభుత్వం సరళతరం చేసిందని కథనం వివరిస్తుంది. కేవలం ఆరు పత్రాలతో cara.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2005 నుంచి ఇప్పటివరకు 206 మంది పిల్లలను దత్తత ఇచ్చారు. దత్తత ఇచ్చే అధికారాన్ని కలెక్టర్లకు మార్చడంతో ప్రక్రియ మరింత వేగవంతమైంది. నిస్సంతాన దంపతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఈ చర్యలు దోహదపడతాయి.

**దత్తత ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు..**

గతంలో పిల్లలను దత్తత తీసుకునే ప్రక్రియ చాలా సంక్లిష్టంగా ఉండేది. సుమారు 16 రకాల పత్రాలు సమర్పించాల్సి ఉండటంతో.. చాలా మంది దంపతులు అడ్డదారులు, అనధికారిక మార్గాలను ఎంచుకునేవారు. ఇది



అనేక న్యాయపరమైన చిక్కులు, పోలీసు కేసులు, ఇతర సమస్యలకు దారితీసేది. ఈ ఇబ్బందులను తొలగించి, దత్తత ప్రక్రియను సరళీకృతం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు.. కేవలం ఆరు ముఖ్యమైన పత్రాలు సమర్పించి దరఖాస్తు చేసుకుంటే.. ప్రక్రియ పూర్తి చేసేలా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అవకాశం కల్పిస్తోంది.

**దత్తత తీసుకోవాలనుకునే వారు..**

www.cara.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దంపతులు, శిశువు వివరాలన్నీ పూర్తి గోప్యంగా ఉంచబడతాయి. దరఖాస్తుతో పాటు దంపతుల ఫోటో, పాన్‌కార్డు, జనన ధ్రువపత్రం, నివాస ధ్రువపత్రం, ఆదాయ ధ్రువపత్రం, దీర్ఘకాలిక ప్రాణాంతక వ్యాధులు లేనట్లు వైద్య అధికారి జారీ చేసిన ధ్రువపత్రం, వివాహ నమోదు పత్రం వంటివి సమర్పించాలి. దరఖాస్తు చేసుకునే సమయంలో రూ.60,000.. బిడ్డను స్వీకరించేటప్పుడు రూ.40,000 ప్రభుత్వానికి డీడీ రూపంలో చెల్లించాలి. దరఖాస్తు చేసుకున్న వారికి లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇస్తారు. ఆ తర్వాత సీనియారిటీ ప్రకారం దత్తత ఇస్తారు.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2005లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశుగృహను ప్రారంభించారు. ఇప్పటివరకు ఈ శిశుగృహ నుంచి దేశీయంగా 196 మంది పిల్లలను, విదేశాలకు 10 మందిని, మొత్తం 206 మంది చిన్నారులను దత్తత ఇచ్చారు. ఇది నిస్సంతాన దంపతులకు, అనాథ చిన్నారులకు ఆశ్రయం కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

దత్తత ఇచ్చే అధికారం గతంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమిషనర్‌కు ఉండేది. ఇప్పుడు ఈ అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు మార్చడం ద్వారా ప్రక్రియను మరింత వేగవంతం చేశారు. జిల్లా సంక్షేమాధికారిణి జయంతి మాట్లాడుతూ.. శిశువు కావాల్సిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే అందజేస్తామని తెలిపారు. ఈ చర్యలన్నీ నిస్సంతాన దంపతుల కన్నీళ్లను తుడిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశిద్దాం.

# కీలక హెచ్చరికలు జారీ..



తెలంగాణ: రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వైద్య ఆరోగ్యశాఖ ప్రజల కోసం హెచ్చరికలు జారీ చేసింది. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నీటిని కాచి తాగాలని, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపింది. జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని ఆరోగ్యశాఖ సూచించింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేసింది. వైద్య ఆరోగ్యశాఖ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కీలక సూచనలు జారీ చేసింది. వర్షాకాలంలో తలెత్తే ఆరోగ్య సమస్యలు, అంటువ్యాధుల వ్యాప్తిని నివారించడానికి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరింది.

**దోమల నియంత్రణ..**

నివారణకు ప్రజలు తమ నివాస ప్రాంతాల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటి తలుపులు, కిటికీలకు దోమ తెరలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దోమలు లోపలికి రాకుండా చూసుకోవచ్చు. సెప్టిక్ ట్యాంకులు, ఇతర నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమలు సంతానోత్పత్తి చేసే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో మెష్‌లను వాడి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించింది. ఆహారం, నీటి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య శాఖ పేర్కొంది. వడకాచిన నీటిని మాత్రమే తాగాలని.. భోజనానికి ముందు, తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించింది. బయట లభించే ఆహార పదార్థాలను, ముఖ్యంగా వీధి చిరుతిళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదని హెచ్చరించింది. ఇవి ఫుడ్ పాయిజనింగ్‌కు దారితీసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

**అంటువ్యాధుల నివారణ..**

వర్షాకాలంలో జలుబు, జ్వరం, దగ్గు వంటి లక్షణాలు సాధారణం. అయితే, ఇవి తీవ్రమైన అంటువ్యాధుల లక్షణాలు కూడా కావచ్చు కాబట్టి, ఎవరైనా ఇలాంటి లక్షణాలతో బాధపడితే వీలైనంత త్వరగా సమీపంలోని ఆసుపత్రిలో చేరి వైద్య సహాయం తీసుకోవాలని వైద్య శాఖ కోరింది. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బయటి వ్యక్తులతో కరచాలనం వీలైనంతగా తగ్గించాలని.. శానిటైజర్ ను ఉపయోగించడం ద్వారా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించింది.

# కొత్త వంగడం వచ్చేస్తోంది.. ఎకరాకు 10 టన్నుల దిగుబడి...

తెలంగాణ: రైతుల కోసం భారత వరి పరిశోధన సంస్థ, ఇక్రిశాట్ సంస్థలు సరికొత్త వంగడాలను అభివృద్ధి చేస్తున్నాయి. ఐఐఆర్ఆర్ ఎకరానికి పది టన్నుల దిగుబడినిచ్చే వరి వంగడాన్ని 2027 నాటికి అందుబాటులోకి తేనుంది. ఇక్రిశాట్ 'ర్యాపిడ్ రాగి' అనే నూతన రాగి వంగడాన్ని రూపొందించింది, ఇది చిరుధాన్యాల సాగులో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ఈ పరిశోధనలు తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరిని ఇవ్వనున్నాయి.

తెలంగాణ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు తగిన దిగుబడి రాక నిరాశ చెందుతున్న పరిస్థితులకు ఇకపై తెరపడనుంది. భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు చీడపీడలను తట్టుకుని.. దిగుబడిని గణనీయంగా పెంచే కొత్త రకం వరి వంగడాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఇదే సమయంలో.. ఇక్రిశాట్ (అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ) కూడా 'ర్యాపిడ్ రాగి' అనే నూతన వంగడాన్ని రూపొందించి.. చిరుధాన్యాల సాగులో నూతన ఆశలు రేపుతోంది.

**వరి దిగుబడిలో సరికొత్త రికార్డు..**

సాధారణంగా ఒక ఎకరం వరి పొలంలో 150–200 వడ్ల గింజలతో 2 నుంచి 2.5 టన్నుల



దిగుబడి వస్తుంటుంది. గత సంవత్సరం అక్టోబర్‌లో విడుదలైన డీఆర్ఆర్ ధాన్ 75, 76 రకాల్లో కంకికి 450–500 గింజలు వచ్చి 3.5 నుంచి 4.5 టన్నుల దిగుబడిని ఇచ్చాయి. ఇప్పుడు, ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు దీనికి రెట్టింపు స్థాయిలో కంకికి వెయ్యి గింజలతో.. ఎకరానికి 10 టన్నుల భారీ దిగుబడిని సాధించే దిశగా కొత్త వరి వంగడాన్ని సిద్ధం చేస్తున్నారు.

"కంకికి వెయ్యి గింజలతో ఎకరం విస్తీర్ణం గల భూమిలో పది టన్నులు పండే వరి వంగడం 2027 డిసెంబర్ నాటికి అందుబాటులోకి తేవాలని సంకల్పించాం" అని ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. దీనిపై ప్రాథమిక ప్రయోగాలు ఇప్పటికే పూర్తయ్యాయి. తుది ఫలితాలు వచ్చాక, మరో రెండేళ్ళలో ఈ వంగడాలు రైతులకు అందుబాటులోకి వస్తాయి. హైబ్రిడ్ విధానంలో కాకుండా.. సంప్రదాయ రకాల కలయిక ద్వారా ఈ కొత్త రకాన్ని సృష్టిస్తున్నారు. తక్కువ కాలవ్యవధిలో సాగయ్యే సన్న రకంగా, తెగుళ్లను తట్టుకునే విధంగా, గ్లూకోజ్ శాతం తక్కువగా ఉండేలా దీన్ని రూపొందిస్తున్నారు. ఇది వరి సాగులో ఒక కొత్త చరిత్రను సృష్టిస్తుందని, ప్రస్తుతం చైనాలో హైబ్రిడ్ వరి ఎకరానికి 6 టన్నులు వస్తుంటే, దాన్ని అధిగమించి రైతులకు ఉత్పాదకతను, దేశానికి ఆహార భద్రతను రెట్టింపు చేస్తుందని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త రకం విత్తనోత్పత్తికీ ఇది అనుకూలం.

మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలకు సంపూర్ణ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు (మిల్లెట్స్) పరిష్కార మార్గంగా మారుతున్నాయి. రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, ఊదలు, సామలు, అరికెలను మరింతగా వినియోగంలోకి తెచ్చేందుకు విస్తృతంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో.. ఇక్రిశాట్ రాగులపై విస్తృత పరిశోధనలు చేసి, 'ర్యాపిడ్ రాగి' అనే పేరుతో ఒక కొత్త వంగడాన్ని అభివృద్ధి చేసింది.

మన దేశంలో జొన్న.. సజ్జల తర్వాత మూడవ అత్యంత ముఖ్యమైన చిరుధాన్యంగా రాగి పంట గుర్తింపు పొందింది. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఎకరాల్లో.. తెలంగాణలో 13,000 ఎకరాల్లో రాగి సాగవుతోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వంగడాలతో పంట కాలం 135 రోజులుగా ఉండటంతో ఏడాదికి రెండు పంటలు మాత్రమే సాధ్యమవుతున్నాయి. ర్యాపిడ్ రాగి వంటి కొత్త వంగడాల వల్ల పంట కాలాన్ని తగ్గించి, అధిక దిగుబడులు సాధించే అవకాశం లభిస్తుంది. ఈ పరిశోధనలు తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చి, రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు

తెలంగాణ: ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు జారీ చేసింది. గతంలో బీఎస్పీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేస్తోందని ఆయన ఆరోపించారు. సిట్ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని అధికారులు కోరినా ఆయన స్పందించలేదు.

తెలంగాణను కుదిపేస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త పరిణామం చోటు చేసుకుంటుంది. మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. అయితే తమ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని చెప్పగా.. ఆయన స్పందించలేదని తెలుస్తోంది. తనకు సిట్ నుంచి నోటీసులు అందాయన్న విషయాన్ని ప్రవీణ్ కుమారే నేరుగా ట్విటర్‌లో తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ఉన్న సమయంలో తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందంటూ ఆయన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతున్న విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి గతంలో ఫిర్యాదు కూడా చేశారు. ఇదే విషయంలో జూలై 14న సిట్ ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు అందజేసింది. అయితే, ఇప్పటి వరకు ఆయన స్పందించలేదు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో వాంగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలంటూ సిట్ అధికారులు పేర్కొన్నారు. ఐపీఎల్‌గా 26 ఏళ్లపాటు సేవ అందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 2021, జూలై 20న స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకున్నారు. 1995 బ్యాచ్ ఐపీఎస్ అయిన ఆయన అడిషినల్ డీజీపీగా బాధ్యతలు కూడా నిర్వర్తించారు. జూలైలో వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించిన ఆయన ఆగస్టులో బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. 2023లో సిర్పూర్ అసెంబ్లీ స్థానానికి కూడా పోటీ చేశారు. 2024 మార్చి 16న బీఎస్పీకి రాజీనామా చేసి 18వ తేదీన బీఆర్ఎస్‌లో చేరారు. గతంలో ఇదే బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేయడంతో, ఇప్పుడు సిట్ అధికారులు వాంగ్మూలం ఇవ్వాలని పిలిచారు. ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉండటంతో



తమ పార్టీకి వ్యతిరేకంగానే వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందన్న కారణంతోనే సిట్ కార్యాలయానికి వెళ్లడం లేదని తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటికే 600కు పైగా బాధితుల నుంచి సిట్ అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలతో పాటు ప్రముఖులను కూడా సిట్ ప్రశ్నించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును కూడా సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.

## తెలంగాణలో ఎందుకు ఇవ్వరు?

తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ఆలస్యం చేస్తోందని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా దివ్యాంగుల పింఛన్ పెంపుపై మందకృష్ణ మాదిగ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న ఎల్బీ స్టేడియంలో మహా గర్జన సభను ఏర్పాటు చేశారు. ఈ సభ్యను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తోందని ప్రతిపక్షాలు.. ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా దివ్యాంగుల పింఛన్ల పెంపు విషయంలో ప్రభుత్వం తీరుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన దివ్యాంగులు, చేయూత పింఛన్‌దారుల మహాగర్జన సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులను మోసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా దివ్యాంగుల పింఛన్‌ను నెలకు రూ.4,000 నుంచి రూ.6, 000కు పెంచుతామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ మొత్తాన్ని రూ.4,00 0కు పెంచుతామని హామీ ఇచ్చిం ది. అయితే.. ప్రభుత్వం ఏర్పడి ఏడదిన్నర దాటినా ఇప్పటివరకు ఈ పెంపు అమలు కాలేదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తన ఎన్నికల హామీ మేరకు పింఛన్‌ను పెంచి ఇస్తుంటే.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు. ఇది దివ్యాంగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. పింఛన్ల పెంపు సాధన కోసం ఆగస్టు 13న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో మహాగర్జన సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా కండరాల క్షీణత కలిగిని వారకి కూడా రూ.15 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ పాల్గొన్నారు.

# భయపడేదే లేదు!

తెలంగాణ: బీజేపీలో బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య విభేదాలు ముదురుతున్నాయి. హుజురాబాద్‌లో ఓటమిపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు ఈటెల కౌంటర్ ఇచ్చారు. తన నియోజకవర్గంలో కొందరు వ్యతిరేకంగా పనిచేయడం వల్లే ఓట్లు తగ్గాయని బండి సంజయ్ ఆరోపించారు. దీనిపై స్పందించిన ఈటెల, ఇకపై స్ట్రెయిట్ ఫైట్ ఉంటుందని, అవమానాలను ఎదుర్కొనే ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. కడుపులో కత్తులు పెట్టుకున్న వారితో పోరాడలమేన్నారు. కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ బీజేపీలో బండి సంజయ్ వర్సెస్ ఈటెల వ్యవహారం రోజురోజుకు ముదురుతోంది. వైఎస్సార్, కేసీఆర్ లాంటోళ్లతోనే కొట్లాడానని.. తానెవ్వరికీ భయపడేదే లేదు అంటూ ఈటెల రాజేందర్ అన్నారు. హుజురాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఈటెల ఇవాళ కౌంటర్ ఇచ్చారు.



మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఈరోజు తన నివాసంలో కార్యకర్తల తో మాట్లాడారు. హుజూరా బాద్ నియోజక వర్గంలో తనకు వ్యతిరేకంగా చాలా మంది పనిచేశారని, కేవలం ఇక్కడ మాత్రమే ఓట్లు తగ్గాయని బండి సంజయ్ ఇటీవల వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో శామీర్‌పేటలోని ఈటెల ఇంటికి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వారిని ఉద్దేశించి ఈటెల మాట్లాడుతూ ఇక నుంచి స్ట్రయిట్ ఫైటే ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉందన్నారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలు దాటి తాను ఈ స్థాయికి ఎదిగానని ఈటెల రాజేందర్ అన్నారు. కేసీఆర్ ఆ రోజు కూడా తన విషయంలో అవమానించారని.. కానీ హుజూరాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారన్నారు. తన పక్షాన నిలిచిన కార్యకర్తలను కూడా తాను కాపాడుకుంటానని ఈ సందర్భంగా ఆయన మాటిచ్చారు. హుజూరాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని, దక్షిణ భారతదేశం లో తన నియోజకవర్గానికి వచ్చి దేశ ప్రధాని నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఈటెల గుర్తు చేశారు. శత్రువుతో అయినా కొట్లాడొచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకునే వారితో పోరాడలేమం టూ బండిని ఉద్దేశిస్తూ విమర్శలు చేశారు. బీజేపీ అన్ని రకాల అంశాలను పరిగణనలోకి తీసుకుంటా రని తాను ఈ పార్టీలోకి వచ్చానని చెప్పారు. తాను తొక్కని ఇంటి గడప లేదని, తనకు తెలియని వారే లేరన్నారు. వీరుడు ఎక్కడా భయపడడని.. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని, ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అంటూ విమర్శించారు.

# ప్రజల కోరిక ఏంటి?

తెలంగాణ: మహారాష్ట్ర సరిహద్దులోని 14 గ్రామాలకు ఇద్దరేసి సర్పంచ్‌లు ఉన్నారు. అంతేకాకుండా ప్రజలకు రెండు రేషన్ కార్డులు, ఓటర్ ఐడీలు ఉన్నాయి. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇక్కడి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాయి. వీరందరూ రెండు రాష్ట్రాల ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ గ్రామాలు తమవేనంటూ మహారాష్ట్ర, ఇరు రాష్ట్రాలు వాదించుకుంటున్నాయి. అసలు ఈ వివాదం ఎలా మొదలైంది? ప్రజలు ఎటువైపు మొగ్గు చూపుతున్నారు? అనే విషయాలు తెలుసుకుందాం.

అక్కడ ఒకే గ్రామానికి రెండు గ్రామ పంచాయతీలు, ఇద్దరు సర్పంచ్‌లు ఉంటారు. ప్రజలకు రెండు ఓటర్ ఐడీలు, రెండు రేషన్ కార్డులు ఉంటాయి. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పరిపాలిస్తాయి. విద్యాబోధన రెండు భాషల్లో సాగుతోంది. అంతేకాదండోయ్.. ఇద్దరు ముఖ్యమంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు వీరికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 14 గ్రామాల్లో పరిస్థితి ఇది. దీనిపై రెండు రాష్ట్రాల మధ్య చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ 14 గ్రామాలు తమవేనని, వాటిని విలీనం చేసుకుంటామని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చేసిన వ్యాఖ్యలు.. తెలంగాణ ఆగ్రహానికి కారణమయ్యాయి.

**అసలేంటీ ఆ 14 గ్రామాల వివాదం?**

కుమురంభీం జిల్లా (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని) కెరమెరి మండలంలోని ముకద్దంగూడ, కోట, అంతాపూర్, పరందోలి, గౌరీ, బోలాపటార్, లెండిగూడ, ఏసాపూర్, ఇంద్రానగర్, పద్మావతి, పాల్సగూడ, నారాయణగూడ, మహారాజ్ గూడ,



శంకర్‌లోధి అనే 14 గ్రామాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండేవి. భౌగోళికంగా, సాంస్కృతికంగా ఆ ప్రాంతం తమకు అనుకూలంగా ఉందని భావించిన మహారాష్ట్ర ప్రభుత్వం.. 1987లో ఈ గ్రామాలను చంద్రపూర్ జిల్లాలోని జివితి తాలూకాలో కలపింది. దీంతో వివాదం మొదలైంది. మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఈ గ్రామాలు తమవంటే తమవని ప్రకటించుకున్నాయి.

ఆ తర్వాత కొన్నాళ్లకు ఈ సమస్య పరిష్కారానికి సీకే నాయుడు కమిషన్‌ను ఏర్పాటు చేశాయి అప్పటి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు. ఈ సమస్యను పరిశీలించిన సీకే నాయుడు కమిషన్.. అప్పటి ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా రిపోర్టు ఇచ్చింది. ఈ నివేదికపై అభ్యంతరం వ్యక్తం చేసిన మహారాష్ట్ర.. సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది.

సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో.. ఆ తర్వాత నుంచి ఈ గ్రామాల్లో ద్వంద్వ పరిపాలన కొనసాగుతోంది. గ్రామస్థులకు రెండు రాష్ట్రాల నుంచి రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఓటర్ ఐడీ కార్డులు ఉన్నాయి. వారు రెండు రాష్ట్రాల్లో ఓటు వేస్తున్నారు. రెండు రాష్ట్రాల నుంచి సంక్షేమ పథకాలను పొందుతున్నారు. ఈ గ్రామా లకు రెండు గ్రామ పంచాయతీలు, ఇద్దరు సర్పంచ్‌లు కూడా ఉన్నారు. ఇక వేర్వేరు సమయాల్లో రెండు రాష్ట్రాలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఈ గ్రామాల్లో తిరుగుతాయి. ఇక్కడి పాఠశాలల్లో మరాఠీ, తెలుగు మీడియంలో విద్యా బోధన జరుగుతోంది. రోడ్లు మహారాష్ట్ర వేయిస్తే.. తెలం గాణ కరెంట్ పోల్స్ వేసి విద్యుత్తు అందిస్తోంది. మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి బావన్‌కులే ఈ వివాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు. ఈ గ్రామాలను మహారాష్ట్రలో విలీనం చేసే ప్రక్రియను ప్రారంభించామని ఇటీవల ఆయన ప్రకటించారు. అయితే, దీనిపై తెలంగాణ ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

**మహారాష్ట్ర వాదన ఇదే**

ఈ 14 గ్రామాలు చంద్రపూర్ జిల్లా.. జివతి తాలూకాకు చెందినవని మహారాష్ట్ర చెబుతోంది. తమ వద్ద ఈ గ్రామాలకు సంబంధించిన పూర్తి రెవెన్యూ రికార్డులు ఉన్నాయని మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే ఇటీవల పేర్కొన్నారు. 1956లో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు.. ఈ గ్రామాలు మహారాష్ట్రలో భాగంగా ఉన్నాయని వాదిస్తోంది.

ఈ గ్రామాల్లో నివసించే ప్రజలు ప్రధానంగా మరాఠీ భాష మాట్లాడుతారని.. వారి రోజువారీ కార్యకలాపాలు మరాఠీలోనే జరుగుతాయని మహారాష్ట్ర చెబుతోంది. ఇక్కడి ప్రజలు మహారాష్ట్రలో ఓటు వేస్తున్నారని, ఇక్కడే ఓటర్లుగా నమోదు చేసుకున్నారని వాదనలు తెరపైకి తెచ్చింది. అంతేకాకుండా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు కల్పించామని చెబుతోంది.

**తెలంగాణ వాదన**

ఈ వివాదానికి సంబంధించి కేకే నాయుడు కమిషన్ తీర్పు ఇచ్చిందని.. దాని ప్రకారం ఈ 14 గ్రామాలు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగమని తెలంగాణ వాదిస్తోంది. ఈ కమిషన్ తీర్పు ఆధారంగానే తెలంగాణకు ఈ గ్రామాలపై పరిపాలనా నియంత్రణ ఉందని చెబుతోంది. ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ సరఫరా, సంక్షేమ పథకాలు అందిస్తోందని అంటోంది. అంతేకాకుండా ప్రజలు కూడా తెలంగాణలోనే ఉండాలని కోరుకుంటున్నారని చెబుతోంది. మహారాష్ట్ర ప్రకటనపై ఇక్కడ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్నట్లు తెలుస్తోంది. వారు తెలంగాణలోనే ఉంటడానికి ఆసక్తి చూపిస్తున్నారు. తమను తెలంగాణలోనే కొనసాగేలా చూడాలని కొమురం భీం అసిఫాబాద్ కలెక్టర్‌కు కొంత మంది స్థానికులు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మహారాష్ట్ర ప్రకటనకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని.. స్థానిక ప్రజాప్రతినిధులను అక్కడ ప్రజలు కోరుతున్నారు.

ఈ గ్రామాల్లోని ప్రజలు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యారని తెలుస్తోంది. ముఖ్యంగా రైతు భరోసా, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యారు. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచే ఇలాంటి పథకాలకు ఇక్కడి ప్రజలు ఆకర్షితులయ్యారు. మహారాష్ట్రలో వారికి ఆ హోదా లేదు. ఈ కారణాల వల్ల వాళ్లు తెలంగాణలోనే కొనసాగడానికి మొగ్గు చూపుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం.. రాష్ట్ర సరిహద్దులను మార్చే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంది. తెలంగాణ కూడా ఇదే వాదన వినిపిస్తోంది. ఒక రాష్ట్ర రెవెన్యూ మంత్రి ప్రకటన చేయడం ద్వారా సరిహద్దులు మారవని పరోక్షంగా అంటోంది.

# 20 ఏళ్ల తర్వాత ఏపీలో ఎన్నికలు..

ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చేసిన ప్రకటన.. దీనికి సంకేతం ఇస్తోంది. రాష్ట్రంలో వివిధ కారణాలతో వాయిదా పడిన స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి నారాయణ ఇటీవల ప్రకటించారు. దీంతో రాజాం మున్సిపాలిటీకి కూడా త్వరలోనే ఎన్నికలు జరుగు తాయనే సంకేతాలు వస్తున్నాయి. రాజాం నగర పంచాయతీగా అప్ గ్రేడ్ అయిన తర్వాత రెండు దశాబ్దాల నుంచి ఇక్కడ ఎన్నికలు జరగడం లేదు. అయితే త్వరలోనే ఎన్నికలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

ఏపీ: రాజాం మున్సిపాలిటీకి త్వరలోనే ఎన్నికలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో వాయిదా పడిన స్థానిక సంస్థల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామని మంత్రి నారాయణ ప్రకటించడంతో రాజాం మున్సిపాలిటీలో ఎన్నికల సందడి మొదలైంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎన్నికలు జరగకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. కోర్టు సమస్యలు, గ్రామాల విలీనం కారణంగా ఎన్నికలు వాయిదా పడ్డాయి. త్వరలోనే ఎన్నికలు నిర్వహిం చాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఎన్నాళ్లకెన్నాళ్లకు.. రాజాం మున్సిపాలిటీకి త్వరలోనే ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చేసిన ప్రకటన.. దీనికి సంకేతం ఇస్తోంది. రాష్ట్రంలో వివిధ కారణాలతో వాయిదా పడిన స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి నారాయణ ఇటీవల ప్రకటించారు. దీంతో రాజాం మున్సిపాలిటీకి కూడా త్వరలోనే ఎన్నికలు జరుగు తాయనే సంకేతాలు వస్తున్నాయి. రాజాం నగర పంచాయతీగా అప్ గ్రేడ్ అయిన తర్వాత రెండు దశాబ్దాల నుంచి ఇక్కడ ఎన్నికలు జరగడం లేదు. అయితే త్వరలోనే ఎన్నికలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.



కోర్టు సమస్యలు, సమీప గ్రామాల విలీనం కారణంగా ఎన్నికలు జరగకుండా వాయిదా పడిన 21 మున్సిపాలిటీలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి నారాయణ ఇటీవల ప్రకటించారు. ఆయా చోట్ల స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవటంతో 15వ ఆర్థిక సంఘం నిధులు అందటం లేదు. దీంతో ఆయాచోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోంది. ఈ నేపథ్యంలోనే మూడు నెలల్లోగా ఇక్కడ ఎన్నికలు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. రాజాం మున్సిపాలిటీ విషయానికి వస్తే 20 ఏళ్ల కిందట దీనిని నగర పంచాయతీగా అప్ గ్రేడ్ చేశారు. పొనుగంటివలస, కొత్తవలస, కొండంపేట, సారధి మేజర్ పంచాయతీలను ఇందులో విలీనం చేసి రాజాం నగర పంచాయతీగా మార్చారు.

అయితే ఈ విలీనాన్ని సవాల్ చేస్తూ పొనుగంట వలస, కొత్తవలస, కొండంపేట పంచాయతీలు 2005లో కోర్టును ఆశ్రయించాయి. తమ పదవీకాలం ఇంకా ముగిలి ఉండగానే, తమ అనుమతి లేకుండా ఏకపక్షంగా విలీనం చేశారంటూ హైకోర్టులో పిటిషన్ వేశాయి. ఈ పిటిషన్ విచారించిన హైకోర్టు.. నాలుగేళ్ల కిందట తీర్పు ఇచ్చింది. ఈ మూడు పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని.. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశిం చింది. అప్పటి నుంచి ఎన్నికలు జరగడం లేదు. అయితే స్పెషల్ ఆఫీసర్లు తీర్మానాలను ఆమోదిం చడంతో రాజాం నగర పంచాయతీ నుంచి రాజాం మున్సిపాలిటీగా 2021లో మారింది. 24 వార్డులతో రాజాం మున్సిపాలిటీ ఏర్పాటైంది. అయితే ఎన్నికలు మాత్రం జరగకపోగా.. ఏపీ ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం కారణంగా త్వరలోనే రాజాం మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తల్లిదండ్రులను నరికి చంపిన కొడుకు

అల్లూరి: జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. తల్లిదండ్రులను నరికి చంపాడో కొడుకు. డబ్బులు ఇవ్వలేదనే కోపంతో గొడ్డలితో నరికి చంపాడు. అయితే మద్యం మత్తులో ఈ హత్య చేసినట్లు తెలిసింది. మల్లిరెడ్డి అనే వ్యక్తి తన తల్లిదండ్రులైన సన్యాసిరెడ్డి, బోడెమ్మలపై గొడ్డలితో దాడి చేయటంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అయితే మల్లిరెడ్డికి మానసిక స్థితి సరిగా లేదని స్థానికులు చెప్తున్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో తల్లిదండ్రులను ఓ కొడుకు గొడ్డలితో నరికి చంపాడు. మారేడుమిల్లి మండలం తుర్రవాడ గ్రామంలో ఈ దారుణ ఘటన జరిగింది. మల్లిరెడ్డి అనే వ్యక్తి మద్యం మత్తులో.. డబ్బులు ఇవ్వలేదనే కోపంతో తల్లిదండ్రులను గొడ్డలితో నరికి హత్య చేశాడు. ఫుల్లుగా మద్యం సేవించి ఇంటికి వచ్చిన మల్లిరెడ్డి.. తల్లిదండ్రులు సన్యాసిరెడ్డి, బోడెమ్మతో గొడవపడ్డాడు. డబ్బులు ఇవ్వాలంటూ గొడవకు దిగాడు. ఈ క్రమంలోనే ఆవేశంలో గొడ్డలితో తల్లిదండ్రులపై మల్లిరెడ్డి దాడి చేశాడు.

ఈ ఘటనలో సన్యాసిరెడ్డి, బోడెమ్మ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మల్లిరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు మల్లిరెడ్డికి మతిస్థిమితం సరిగా లేదని స్థానికులు చెప్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

మందుకోసం గొడవ.. మహిళ హత్య?

మరోవైపు కూనవరం మండలంలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. మద్యం విషయమై జరిగిన ఘర్షణే హత్యకు కారణమని తెలుస్తోంది. కూటూరు గుట్టలపైనున్న చింతలగండిలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు చెప్తున్న వివరాల ప్రకారం.. కూటూరు గ్రామానికి చెందిన కన్నపురెడ్డి కల్లు విషయమై.. అదే గ్రామానికి చెందిన గంగమ్మ అనే మహిళతో గొడవపడ్డాడు, ఈ క్రమంలోనే చేతిలోని కర్రతో గంగమ్మ తలపై బలంగా కొట్టాడు. ఈ సమయంలో అడ్డొచ్చిన గంగమ్మ భర్త భీమిరెడ్డిపైనా దాడి చేశాడు. ఈ దాడిలో గంగమ్మ చనిపోగా.. భీమిరెడ్డికి చేయి విరిగింది. గంగమ్మ కొడుకు మాధవరెడ్డి ఫిర్యాదు చేయటంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే శుక్రవారం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు బైక్ చోరీ చేసి పారిపోతున్న వ్యక్తులను గ్రామస్థులు వెంటాడి పట్టుకున్న వైనం తడిపుట్టు గ్రామంలో చోటుచేసుకుంది.

తాడిపుట్టుకు చెందిన సుబ్బారావు తన బైక్‌ను రోడ్డు పక్కన ఆపారు. అయితే ఇది గమనించిన గాజువాకకు చెందిన అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనాన్ని తీసుకుని తాడిపుట్టు మీదుగా పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే కొంతమంది గ్రామస్థులు ప్రశ్నించడంతో.. భయంతో బైక్ వదిలి పరుగులు తీశారు. అయితే గ్రామస్థులు వారి వెంటపడి ఇద్దరిని పట్టుకున్నారు. విద్యుత్ స్తంభానికి కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు.

# నా కన్నా.. నీ భార్యే ముఖ్యమా?'..


చిత్తూరు: 'నీకు.. నా కన్నా.. నీ భార్యే ముఖ్యమా...? నేను చనిపోతున్నా' అంటూ ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. చిత్తూరు జిల్లా కుప్పం మండలంలో ఈ ఘటన జరిగింది. వివాహేతర సంబంధం కారణంగా ఆమె ప్రాణాలు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మండలానికి చెందిన ఓ మహిళ సత్యవేలు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఆమె ప్రియుడు సత్యవేలు మొబైల్‌కు 'ఈ మధ్య నన్ను ఎందుకు పట్టించుకోవడం లేదు' అంటూ వాట్సాప్ మెసేజ్ పెట్టింది. ఆ మెసేజ్ చూసిన ప్రియుడు కూడా స్ట్రాంగ్‌గా రిప్లై ఇచ్చాడు. 'ఎప్పుడూ నీతోనే ఉండాలా..? నేను నా భార్యను ఆస్పత్రికి తీసుకెళ్లాలి' అన్నాడు సత్యవేలు. 'అయితే.. నీకు.. నా కన్నా.. నీ భార్యే ముఖ్యమా...? నేను చనిపోతున్నా' అంటూ ఆమె సీరియస్‌గా మళ్లీ మెసేజ్ పెట్టింది. ఆ వెంటనే ఆమె ప్రాణాలు తీసుకుంది.. అయితే పోలీసులు ఆమె మొబైల్ చూసి ఈ విషయాన్ని గుర్తించారు. మహిళ మరణానికి కారణమైన సత్యవేలుపై చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మహిళ మరణానికి కారణమైన సత్యవేలుపై కేసు నమోదు చేస్తామన్నారు పోలీసులు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యే వాళ్లతో కలిసి వేధిస్తున్నారు..

# ప్రభుత్వ అధికారి మిస్సింగ్

ఎన్టీఆర్: జిల్లాలో మైనర్ ఇరిగేషన్ సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.కిషోర్ ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు లేఖ రాయడంతో కలకలం రేగింది. తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు, ఉన్నతాధికారుల వేధింపుల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఆరోపించారు. బదిలీ విషయంలో రాజకీయ జోక్యం జరిగిందని, దళిత ఉద్యోగినైన తనను అన్యాయం చేశారని కిషోర్ లేఖలో పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.కిషోర్ ఆత్మహత్యకు పాల్పడు తున్నట్లు లేఖ రాయడం కలకలం రేపింది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఉన్నతాధికారులు తనను వేధిస్తున్నారని ఆరోపించారు. అలాగే జలవనరుల శాఖ ఉద్యోగుల వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. ఆ తరువాత కిషోర్ కనిపించకుండా పోయారు. కిషోర్ రాసిన లేఖలో రక్తపు మరకలు ఉండటంతో కుటుంబ సభ్యులు ఆందోళనలో ఉన్నారు. కిషోర్ గత నెలలో బదిలీ కావడంతో తిరువూరులో అద్దెకుండే ఇల్లు ఖాళీ చేశారు. శుక్రవారం ఉదయం కిషోర్ మామయ్య ఆయన్ను కారులో కార్యాల యానికి దింపారు.. మధ్యాహ్నం 2.45 గంటలకు ఆయన ఆఫీసు నుంచి బయటకు నడుచుకుంటూ వెళ్లారని చెబుతున్నారు. కిషోర్ రాసిన లేఖను చూసిన వెంటనే జలవనరుల శాఖ అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కిషోర్ మొబైల్ నంబర్ లొకేషన్ ట్రేస్ చేశారు.. చివరిసారిగా ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీఎం బంజార దగ్గర మధ్యాహ్నం 3.15 గంటలకు ఫోన్ సిగ్నల్ ఉంది.. ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. కిషోర్ ఆత్మహత్య లేఖలో పేర్కొన్న పేర్లను ఆయన మామయ్య ఆనందరావు ఫిర్యాదులో తెలిపారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 'నా చావుకు జలవనరుల శాఖ ఈఈ గంగయ్య, డీఈఈ ఉమాశంకర్, ఈఎన్‌సీ బి.శ్యామ్‌ప్రసాద్, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావులే కారణం. బదిలీ అయినా రిలీవ్ చేయకపోవడంతో మనస్తాపాని కి గురై ఆత్మహత్య చేసుకుంటున్నాను. నాకు జలవనరుల శాఖ సాధారణ బదిలీల్లో ఎన్ఎ స్‌సీ ఓ అండ్ ఎం గౌరవరం సెక్షన్‌కు బదిలీ అయింది. ఈఈ, డీఈఈ, ఈఎన్‌సీ.. ఎమ్మెల్యే కొలికపూడితో కలిసి బదిలీ ఆపేలా రాజకీయం చేశారు. నా బదిలీని అడ్డుకునేం దుకు రాజకీ యంగా ప్రయత్నించారు. నేను దళిత ఉద్యోగి ని, నాకు జరిగిన అన్యాయం ఇంకెవరికీ జరగ కూడదు. సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, మంత్రి పీఏ బొట్టు శ్రీనివాసరావుపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. కిషోర్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

# సూసైడ్ చేసుకోవాలనిపించింది..




ఏపీ: మాజీ మంత్రి రోజా కన్నీటి పర్యంతమయ్యారు. నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, టీడీపీకి చెందిన కొందరు వ్యక్తులు టార్గెట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్ ప్రోద్బలంతోనే భానుప్రకాష్ అలా మాట్లాడారని ఆరోపించారు. తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారని, మార్ఫింగ్ ఫోటోలతో తన కుమారుడిని డిప్రెషన్లోకి నెట్టారని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. భగవంతుడు తనకు అండగా ఉంటాడని, తనను బాధపెట్టిన వారికి తగిన గుణపాఠం చెబుతానని అన్నారు. మాజీ మంత్రి రోజా కన్నీటి పర్యంతం అయ్యారు.. లైవ్‌లోనే ఏడ్చేశారు. నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్ తనపై దారుణమైన వ్యాఖ్యలు చేశారని.. కొందరు టీడీపీ పెయిడ్ బ్యాచ్ తనను టార్గెట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానల్ ఇంటర్వ్యూలో రోజా ఎమోషనల్ అయ్యారు.. కన్నీళ్లు పెట్టుకున్నారు. టీడీపీ పెయిడ్ ఆర్టిస్టుల్ని పెట్టి తనను తిట్టుస్తున్నారని.. జబర్దస్త్ నుంచి ఒకడ్ని తీసుకొచ్చి మాట్లాడించారు.. ఎమ్మెల్యేలతో మాట్లాడించా రన్నారు. నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు ఇలా మాట్లాడేందుకు ఎక్కడ నుంచి ఈ ధైర్యం వచ్చిందని.. లోకేష్ ఫోన్ చేసి చెప్పకపోతే ఈ ధైర్యం ఉంటుందా అని ప్రశ్నించారు ఆర్కే రోజా.

ఎన్ని రోజులు వీళ్లను లోకేష్, పవన్ కళ్యాణ్, చంద్రబాబులు కాపాడతారో చూస్తానన్నారు మాజీ మంత్రి రోజా. తనకు ఒక టైమ్ వస్తుందని.. భగవంతుడు తనను సపోర్ట్ చేస్తాడన్నారు. తనను బాధపెట్టిన ప్రతి ఒక్కరూ జీవితంలో చావదెబ్బ తిన్నారని.. చంద్రబాబుతో సహా చరిత్రను చూసుకోవాలన్నారు. మళ్లీ తన జోలికి వస్తున్నారని.. కచ్చితంగా ఈసారి వారు జీరో అయిపోతారన్నారు. వాళ్ల భార్యలు, కూతుళ్లు, కోడళ్లను ఏమైనా అంటే ఊరుకుంటారా అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. తనకు చాలా పట్టుదల ఎక్కువని.. తనను దొంగదెబ్బ తీయాలని చంద్రబాబు, లోకేష్ ఎన్నోసార్లు చాలా ప్రయత్నాలు చేశారని.. అయినా తాను తట్టుకుని నిలబడ్డానని.. ఈరోజు అదే చేస్తానన్నారు. 'దేవుడనేవాడు ఉన్నాడు.. అనవసరంగా ఒక మహిళను కళ్ల నీళ్లు తెప్పించి.. ఆమె జీవితం నాశనం చేయాలనుకుంటే భగవంతుడు ఊరికే వదల డు.. బయటకు రాలేకుండా లోపల పెడతారని తెలుసు కోండి. ఎన్నో కష్ట సమయాల్లో వైఎస్ జగన్ సొంత చెల్లెల్లా నన్ను చూసుకున్నారు. చిన్న సమస్య వచ్చినా, నాకు ఏ ఇబ్బంది జరిగినా అండగా నిలిచారు. జగన్ ఓ వైపు.. మరోవైపు నా భర్త, మా అన్నలు నా వెనుక నిలబడ్డారు. కాబట్టే నేను రాజకీయాల్లో బలంగా ముం దుకు సాగుతున్నాను.. బలంగా ప్రజల సమస్యలపై పోరాటం చేయగలుగుతున్నాను. నా పిల్లల ఫోటోలను కూడా దారుణంగా మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడుతూ మా అమ్మాయి, అబ్బాయిల్ని మానసికంగా క్షోభ పెడుతున్నారు. మా అబ్బాయి చాలా డిప్రెషన్‌లో ఉన్నాడు.. ఆ ఫోటోలు చూస్తే సూసైడ్ చేసుకోవాలనిపిం చింది' అంటూ రోజా బోరున ఏడ్చేశారు.

# షార్ట్ ఫిల్మ్స్ తీసేవారికి అద్భుతమైన అవకాశం

ఏపీ: కేవలం నాలుగు నిమిషాల నిడివి ఉండే షార్ట్ ఫిల్మ్ తీసి లక్ష రూపాయలు గెలుచుకునే అవకాశం. ఈ అవకాశాన్ని ఆంధ్ర సారస్వత పరిషత్ కల్పిస్తోంది. తెలుగు భాషాభివృద్ధి ఇతివృత్తంగా ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ కాంపిటీషన్ నిర్వహిస్తోంది ఆంధ్ర సారస్వత పరిషత్. ఇందులో గెలిచిన వారికి నగదు బహుమతులు, అవార్డులు అందించనున్నారు. ఎంట్రీలను పంపించేందుకు ఆగస్ట్ 14వ తేదీ వరకూ సమయం ఉంది. ఒక్కొక్కరు రెండు ఎంట్రీలు పంపించేందుకు అవకాశం ఉంది.

మీకు షార్ట్ ఫిల్మ్ చేయడంలో అనుభవం ఉందా.. వీక్షకులను ఆకట్టుకునేలా షార్ట్ ఫిల్మ్స్ చేయటంలో మీరు సిద్ధహస్తులా.. చెప్పాల్సిన్న కంటెంట్‌ను సూటిగా, సుత్తి లేకుండా చెప్పటంలో మీకు మీరే సాటి అని అనుకుంటున్నారా.. అయితే అలాంటి వారికో అద్భుత అవకాశం. కేవలం 4 నిమిషాలు వ్యవధి ఉండే షార్ట్ ఫిల్మ్ తీయండి.. లక్షాధికారి కండి..ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్ ఈ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. తెలుగు భాషాభివృద్ధి ఇతివృత్తంగా ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ కాంపిటీషన్ (అంతర్జాతీయ లఘు చిత్ర పోటీలు) నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్ ప్రకటించింది. తెలుగు భాష – చారిత్రక వైభవం, ఆంధ్ర సారస్వత వైభవం, తెలుగు భాషా అభివృద్ధి, తెలుగు వైభవం, తెలుగు భాషా పరిరక్షణ ప్రచారం వంటి ఇతివృత్తాల నేపథ్యంలో ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ ప్రకటించారు.

ఔత్సాహికుల నుంచి వచ్చిన లఘు చిత్రాలను సెప్టెంబర్ 14వ తేదీ గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో ప్రదర్శిస్తారు. ఔత్సాహికులు కనీసం నాలుగు నిమిషాలు అలాగే ఐదు నిమిషాలకు మించకుండా షార్ట్ ఫిల్మ్ తీసి పంపించాల్సి ఉంటు ంది. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ పోటీకి అర్హులే. అయితే షార్ట్ ఫిల్మ్‌లో రాజకీయ పార్టీలు, రెచ్చగొట్టే అంశాలు, అలాగే జాతీయ ఐక్యత కు భంగం కలిగించే విషయాలు ఉంటే అనుమతి ఉండదు. అయితే ఒకసారి దరఖాస్తు చేసుకుంటే మళ్లీ వెనక్కి తీసుకునే



అవకాశం ఉండదని ఆంధ్ర సారస్వత పరిషత్ వెల్లడించింది. ఆగస్ట్ 14వ తేదీలోగా ఆసక్తికలిగిన వారు తమ ఎంట్రీలు పంపించాలని కోరింది.

వీట్రాన్స్‌ఫర్ సాయంతో aspshortfilmcon-test@gmail.com వెబ్ సైట్‌కు తమ ఎంట్రీలను/ షార్ట్ ఫిల్మ్ పంపించాలని ఆంధ్ర సారస్వత పరిషత్ సూచించింది. అలాగే సబ్మిట్ చేయడానికి టెక్నికల్ టీమ్ మెంబర్ల నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ తప్పనిసరి అని పేర్కొంది. ఆసక్తికలిగిన వారు ఒక్కొక్కరు రెండేసి ఎంట్రీలు చేసుకోవచ్చని సూచించింది. డాక్యుమెంటరీలతో పాటుగా నేరటివ్ ఫిల్మ్‌లను కూడా ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ కాంపిటీషన్ కోసం అనుమతిస్తారు. ఈ షార్ట్ ఫిల్మ్స్ భవిష్యత్తు తరాలు తెలుగుభాషను పరిరక్షణను ప్రోత్సహించేలా ఉండాలని ఆంధ్ర సారస్వత పరిషత్ సూచించింది. ఇక ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ కాంపిటీషన్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.లక్ష, రెండో స్థానంలో నిలిచిన వారికి రూ.75 వేలు, మూడో స్థానంలో నిలిచినవారికి రూ.50 వేలు అందిస్తారు. వీటితో పాటుగా మరో ముగ్గురికి కన్సొలేషన్ బహుమతికి కింద రూ.10,116లు అందిస్తారు. అలాగే ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ రచయిత, ఉత్తమ సినిమాటోగ్రఫీ అవార్డులు అందిస్తామని ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రకటించింది. 2026 జనవరి 3వ తేదీన గుంటూరులో జరిగే మూడవ అంతర్జాతీయ తెలుగు మహాసభలలో విజేతలకు పురస్కారాలు, అవార్డులు అందజేయను న్నారు. అలాగే వరల్డ్ తెలుగు కాన్ఫరెన్స్‌లో ఈ లఘు చిత్రాలను ప్రదర్శిస్తారు.



# వారికి కూడా తల్లికి వందనం డబ్బులు

ఏపీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం కింద నిధులు విడుదల చేసింది. గ్రీవెన్స్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. సమస్యల వల్ల విఫలమైన చెల్లింపులను కూడా పరిష్కరించారు. తిరుపతి జిల్లాలో కొంతమంది విద్యార్థులకు డబ్బులు అందకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆధార్ కార్డులలోని తప్పులను సరిచేసి త్వరలోనే ఆ స్కూల్ విద్యార్థుల సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకం డబ్బుల్ని విడుదల చేసింది. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి.. ఒక్కొక్కరికి రూ.13వేల చొప్పున అకౌంట్‌లలో జమ చేసింది. జూన్ 12న తొలి విడత.. ఈ నెల 10న రెండో విడతగా డబ్బులు విడుదల చేశారు. తాజాగా తల్లికి వందనం పథకానికి సంబంధించి మరో అప్డేట్ వచ్చింది. 'తల్లికి వందనం పథకానికి సంబంధించి గ్రీవెన్స్ ద్వారా దరఖాస్తు చేసుకున్నవారికి

తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం తిక్కవరం ఉన్నత పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం డబ్బులు రాలేదు. దీనితో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయుల సహాయంతో సచివాలయాల్లో ఫిర్యాదు చేశారు. మొదటి విడతలో డబ్బులు వస్తాయని ఎదురు చూశారు. రెండవ విడతలో కూడా డబ్బులు రాకపోవడంతో నిరాశలో ఉన్నారు. విద్యార్థుల తల్లుల ఆధార్ కార్డులలో 12 అంకెల బదులు 9 అని నమోదు కావడమే దీనికి కారణమని హెడ్‌మాస్టర్ చెబుతున్నారు. అయితే అందరికీ న్యాయం జరిగేలా తమవంతు ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. ఆధార్ కార్డులలో తప్పుగా నమోదైన సంఖ్యలను సరిచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని..త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. తిరుపతి జిల్లాలో మాత్రమే కాదు ఎన్టీఆర్ జిల్లాలో కూడా ఓ ప్రైవేట్ స్కూల్‌లో 172మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం డబ్బులు రాలేదు. స్కూల్‌లో ఉద్యోగులు చేసిన తప్పుకు విద్యార్థులు బలయ్యారు.. వెంటనే వారి తల్లిదండ్రులు స్కూల్ దగ్గరకు వెళ్లి ప్రశ్నించారు. వెంటనే యాజమాన్యం స్పందించింది.. ఈ 172మంది విద్యార్థుల్లో అర్హత ఉన్న విద్యార్థుల పేర్లను మళ్లీ తల్లికి వందనం పథకం అర్హుల జాబితాలో వచ్చేలా ప్రయత్నాలు చేస్తామని.. ఒకవేళ కుదరకపోతే కనుక స్కూల్ ఫీజును తగ్గిస్తామని హామీ ఇచ్చారు.. దీంతో తల్లిదండ్రులు శాంతించారు.

# తిరుమలలో ఇస్రో సేవలు..



తిరుమల: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల కోసం ఇస్రో సేవల్ని వినియోగించుకోవాలని టీటీడీ రెడీ అవుతోంది. ఈ మేరకు ప్రణాళికల రూపకల్పన చేస్తోంది.. ఈ ఏడాది సెప్టెంబరు 24 తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. అయితే బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే గరుడోత్సవం రోజున భక్తులు భారీగా తరలివస్తారు. అయితే మాడవీధులు, బయట ఎంతమంది భక్తులు శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉందనేది అత్యాధునిక శాటిలైట్ల ద్వారా గుర్తించాలని భావిస్తున్నారట. భక్తుల సమాచారాన్ని తెలుసుకొనేందుకు ఇస్రో సాయం తీసుకోనున్నారట. అప్పుడు తగిన విధంగా ఏర్పాట్లు చేయొచ్చని టీటీడీ అధికారులు భావిస్తున్నారు.

మరోవైపు టీటీడీ అడిషనల్ ఈవో ఇటీవల బ్రహ్మోత్సవాలపై సమీక్ష చేశారు.. ఈ మేరకు టీటీడీ ఒక ప్రకటన విడుదల చేసింది. 'తిరుమలలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ప్రణాళికలు రూపొందించి నిర్దేశిత సమయంలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి విభాగాధిపతులను ఆదేశించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై విభాగాల వారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. 16-09-2025 కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 23-09-2025 శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, 24-09-2025 ధ్వజారోహణం, 28-09-2025 గరుడ వాహనం, 01-10-2025 రథోత్సవం, 02-10-2025 చక్రస్నానం ఉంటుంది' అని తెలిపారు.

'ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు. వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దు. విజిలెన్స్, పోలీసు విభాగాల సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, రోడ్ మ్యాప్ లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశం. భక్తులకు దర్శన క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన ప్రాంతాల్లో విరివిగా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవా లని ఆదేశం. భక్తుల అవసరాలకనుగుణంగా ఇంజనీరింగ్ పనులు చేపట్టాలి' అని ఆదేశించారు.

'గ్యాలరీల్లో భక్తులకు సమస్యలు తలెత్తకుండా మరుగు దొడ్లు పరిశుభ్రంగా ఉంచేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవాలని ఆదేశం. భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశం. శ్రీవారి సేవకులుగా యువతీ, యువకులను ఆహ్వానించి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశం.

# మాట వినకపోతే మీకే నష్టం...



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న మెగా 157 మూవీ నుంచి అనధికారిక వీడియోలు, ఫోటోలు లీక్ అవుతుండటంపై చిత్ర యూనిట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో లీక్ చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించాయి. సెట్‌లో అనుమతి లేకుండా చిత్రీకరణ చేయడం, షేర్ చేయడం మేథో సంపత్తి హక్కులకు వ్యతిరేకమని పేర్కొన్నారు. ఈ సినిమా పట్ల అభిమానులు, మీడియా అధికారిక సమాచారం కోసం మాత్రమే ఎదురు చూడాలని కోరారు. చిత్ర బృందం ఎంతో శ్రద్ధతో ఈ ప్రాజెక్టును రూపొందిస్తోందని స్పష్టం చేశారు.

మెగాస్టార్ చిరంజీవి , అనిల్ రావిపూడి కాంబినేషన్లో తెరకెక్కుతోన్న సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న అనిల్ రావిపూడి చిరంజీవి సినిమాని అంతకుమించి తెరకెక్కించాలన్న పట్టుదలతో ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే లేడీ సూపర్‌స్టార్ నయనతారని ఆయనకు జోడీగా తీసుకొచ్చాడు. ఇందుకోసం ఆమెకు ఏకంగా రూ.18 కోట్ల రెమ్యునరేషన్ ఇస్తున్నారట. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్న ఈ మూవీలో విక్టరీ వెంకటేష్ ప్రత్యేక అతిథి పాత్రలో కనపడనున్నారు. ఈ మూవీలో చిరంజీవి తన అసలు పేరైన శంకర్ వరప్రసాద్‌గా నటించనుండటం మరో విశేషం. 'మన శివ శంకర్ వరప్రసాద్ గారు' అనే టైటిల్ పరిశీలనలో ఉన్న ఈ చిత్రంలో చిరంజీవి డ్రిల్ మాస్టర్‌గా కనిపించున్నట్లు వార్తలొస్తున్నాయి.

ప్రస్తుతం ఈ సినిమా కేరళ పరిసరాల్లో షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా ఈ షూటింగ్‌కి సంబంధించి వీడియోలు బయటకు రావడం కలకలం రేపింది. పూలతో అందంగా అలంకరించిన బోటులో చిరంజీవి, నయనతార కూర్చుని ప్రయాణిస్తున్న సన్నివేశాల్ని చిత్రీకరిస్తుండగా దూరం నుంచి ఎవరో వాటిని ఫోన్లో రికార్డు చేశారు. ఈ దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో మేకర్స్ షాకయ్యారు. ఇలాంటి లీకులకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ సంస్థలు ఓ లేఖను విడుదల చేశాయి.

' మెగా 157 ' సినిమా షూటింగ్ సెట్ నుంచి అనధికారికంగా వీడియోలు, ఫోటోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నట్లు మేం గమనించారు. ఇది మేథో సంపత్తి హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుంది. సెట్ నుంచి ఏదైనా కంటెంట్‌ను తగిన అనుమతి లేకుండా తీసుకోవడం, షేర్ చేయడం మానుకోవాలని అందరినీ అభ్యర్థిస్తున్నాం. ఇలాంటి చర్యలు క్రియేటివిటీకి అంతరాయం కలిగించడమే కాకుండా.. ఈ ప్రాజెక్ట్ కోసం ఎంతో కష్టపడి పనిచేస్తోన్న టీమ్ ప్రయత్నాలను తక్కువ చేస్తాయి. ఏ వ్యక్తిగానీ, ప్లాట్‌ఫామ్ గానీ మా మెటీరియల్‌ను షేర్ చేసినా, అప్‌లోడ్ చేసినా, సర్క్యులేట్ చేసినా.. కాపీ రైట్ ఉల్లంఘన, యాంటీ పైరసీ చట్టాల ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం. 'మెగా 157' సినిమా మేమంతా ఎంతో శ్రద్ధగా, ప్రేమతో రూపొందిస్తోన్న ప్రాజెక్ట్. ఫ్యాన్స్, మీడియా ప్లాటఫామ్స్ అధికారికంగా మేం విడుదల చేసే సమాచారం కోసం వేచి ఉంటూ మాకు సహకరించాలని కోరుతున్నాం. ఈ ప్రాజెక్ట్ మీద ఆసక్తిని, విశ్వసనీయతను కాపాడుకుందాం. అర్థం చేసుకునే మీ స్వభావానికి, నిరంతర సహకారానికి మేం హృదయపూర్వ కంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము' అంటూ లేఖలో పేర్కొన్నారు. మేకర్స్ హెచ్చరికలతో అయినా ఈ సినిమాపై వచ్చే లీకులు ఆగుతాయో లేదో వేచి చూడాలి.

# టికెట్ రేట్లు పెంపు..



పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు' విడుదలకు సిద్ధంగా ఉంది. ఏపీలో టికెట్ ధరల పెంపుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.150 వరకు, మల్టీప్లెక్స్‌లలో రూ.200 వరకు పెంచుకోవచ్చు. తెలంగాణలో అనుమతి కోసం నిర్మాతలు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా తెలంగాణ నేపథ్యం ఉన్న కథతో తెరకెక్కడంతో అక్కడ కూడా టికెట్ రేట్లు పెరిగే అవకాశం ఉంది.

రెండేళ్ల తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న సినిమా ' హరి హర వీరమల్లు '. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ హిస్టారికల్ యాక్షన్ మూవీ మరో ఐదు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులను క్రియేట్ చేస్తుందని సోషల్ మీడియాలో చర్చలు మొదలుపెట్టారు. ఇదంటుంచితే డిప్యూటీ సీఎం సినిమా టికెట్ రేట్ల విషయంలో ఏపీ ప్రభుత్వం తాజాగా ప్రత్యేక అనుమతులు ఇచ్చింది.'హరి హర వీరమల్లు' సినిమా ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని, జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లో టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం స్పెషల్ జీవో జారీ చేసింది. సినిమా రిలీజైన తర్వాత మొదటి రెండు వారాలపాటు ధరలు పెంచుకోడానికి అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాత గవర్నమెంట్ ని కోరారు. కానీ మొదటి 10 రోజులు మాత్రమే రేట్లు పెంచడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 'హరి హర వీరమల్లు' సినిమా రిలీజయ్యే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై లోయర్ క్లాస్ కు రూ.100, అప్పర్ క్లాస్ కు రూ.150 పెంచుకునే వెసులుబాటు కల్పించారు. మల్టీప్లెక్స్‌లలో మాత్రం రూ.200 వరకు ధరలు పెంచేందుకు అనుమతి ఇచ్చింది. 23వ తేదీన పెయిడ్ ప్రీమియర్స్ కి రూ.600 టికెట్ రేట్లు పెంచుతున్నారు. దీనికి జీఎస్టీ అదనంగా ఉంటుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సినిమా రిలీజైన 10 రోజుల తర్వాత సాధారణ టికెట్ ధరలతో సినిమా టికెట్లు విక్రయించాల్సి ఉంటుంది.

మరోవైపు తెలంగాణలో టికెట్ రేట్లు పెంచుకోడానికి పర్మిషన్ కోరుతూ 'హరి హర వీరమల్లు' నిర్మాత ఏఎం రత్నం ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేశారు. ఇప్పటికైతే దీనిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. తెలంగాణ రాష్ట్రంతో ముడిపడి ఉన్న ఫిక్షనల్ స్టోరీతో రూపొందిన సినిమా కావడంతో, టికెట్ రేట్స్ హైక్ కి పర్మిషన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. అదే జరిగితే నైజాంలో పవన్ కళ్యాణ్ సినిమాకి భారీ ఓపెనింగ్స్ రావడానికి ఛాన్స్ ఉంటుంది.

'హరిహర వీరమల్లు' చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఇది ఫిక్షనల్ కథతో రూపొందించిన హిస్టారికల్ మూవీ. ఇందులో పవన్ కళ్యాణ్ ఒక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, బాబీ డియోల్ విలన్ పాత్రలో నటించారు. ఎం.ఎం.కీరవాణి సంగీతం సమకూర్చారు. ఇప్పటికే ఓవర్సీస్ లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ చెయ్యగా.. 9 వేలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లుగా మేకర్స్ తెలిపారు. త్వరలోనే తెలుగు రాష్ట్రాల్లోనూ బుకింగ్స్ ఓపెన్ చేయనున్నారు.

# మరో కొత్త బిజినెస్..




టాలీవుడ్ టాప్ హీరోయిన్ సమంత తాజాగా లగ్జరీ పెర్ఫ్యూమ్ బిజినెస్‌కి శ్రీకారం చుట్టనుందట. కాన్సెప్ట్ డిజైన్ నుంచి బ్రాండింగ్ వరకు అన్నింటికీ ఆమె స్వయంగా పర్యవేక్షణ చేస్తోందట.సినిమాల్లో సంపాదించిన డబ్బును తెలివిగా పెట్టుబడిగా మార్చే తీరుతో సమంత ప్రశంసలు అందుకుంటోంది. "దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి" అన్న సామెతను ఆమె నిజంగా అమలు చేస్తోంది అంటున్నారు నెటిజన్లు. స్టార్ హీరోయిన్ సమంత ఇటీవల తన సినిమాలతో కంటే డేటింగ్ వార్తలతోనే ట్రెండింగ్‌లో ఉంటోంది. ఇండస్ట్రీకి వచ్చి పదిహేనేళ్లయినా ఇప్పటికీ ఆమె క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. తెలుగు, తమిళ భాషల్లో ఎన్ని చిత్రాలతో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన సమంత అక్కినేని నాగచైతన్యతో వివాహ బంధంలోకి అడుగుపెట్టి కొన్నాళ్లకే విడాకులు తీసుకుంది. ఆ తర్వాత నాగచైతన్య మరో హీరోయిన్ శోభితను పెళ్లి చేసుకుని హాయిగా కాపురం చేసుకుంటుంటే.. సమంత మాత్రం ఇంకా సింగిల్‌గా ఉంది. అయితే బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు తరుచూ వార్తలొస్తున్నాయి. దానికి తగినట్లుగానే కలిసి విమానంలో ప్రయాణించడం, ఈవెంట్లకు హాజరుకావడం వంటి చర్యలతో ఈ జంట తమ మధ్య రిలేషన్‌పై హింట్స్ ఇస్తూనే ఉంది. అయితే ఇద్దరిలో ఏ ఒక్కరూ తమ రిలేషన్‌ని బయటపెట్టడం లేదు.

ప్రస్తుతం తనకు నటిగా అవకాశాలు తగ్గిపోవడంతో నిర్మాతగా మారి సినిమాలు చేస్తోంది సమంత. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ ఏర్పాటు చేసి ఇటీవలే 'శుభం' అనే సినిమాని తెరకెక్కించడంతో పాటు అందులో చిన్న పాత్రలో మెరిసింది. చాలా తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సమంతకు బాగానే లాభాలు తెచ్చిపెట్టిందని ఫిల్మ్ నగర్ టాక్. ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమాలో నటించడంతో పాటు తానే నిర్మిస్తోంది. అలాగే బాలీవుడ్‌లో 'రక్త బ్రహ్మాండ' అనే వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది. తాజాగా సమంత కొత్త వ్యాపారం మొదలుపెట్టిందట. అదే లగ్జరీ పెర్ఫ్యూమ్ బిజినెస్. దీనికి సంబంధించి కాన్సెప్ట్ నుంచి బ్రాండింగ్ వరకు అన్నీ తానే దగ్గరుండి చూసుకుంటోందట. ప్రొడక్ట్ రెడీ అయ్యాక తానే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి మార్కెటింగ్ చేయాలనుకుంటోందట. మొత్తానికి సినిమాల ద్వారా సంపాదించిన సొమ్మును వృథా చేయకుండా బిజినెస్‌లో పెట్టడం అనేది మంచి విషయంగానే చెప్పాలి. ఇప్పటికే టాలీవుడ్‌కి చెందిన హీరో హీరోయిన్లు ఎంతోమంది అనేక రకాలైన బిజినెస్‌లు చేస్తున్న సంగతి తెలిసిందే.

సమంతకి ఇంతకుముందే అన్నేక వ్యాపారానాలున్నాయి. ఫ్యాషన్‌పై ఎంతో ఆసక్తి చూపించే ఆమె 'సాకీ' అనే డిజైనర్ దుస్తుల వ్యాపారం నిర్వహిస్తోంది. అలాగే ఏకమ్ ఎర్లీ లెర్నింగ్ సెంటర్ పేరుతో పిల్లల కోసం ప్లే స్కూల్ కూడా నడుపుతుంది. మరోవైపు ఓ సూపర్ ఫుడ్ సంస్థలో భారీగా పెట్టుబడులు పెట్టింది. ఇలా తన వ్యాపారాలతో ఏడాదికి 3 మిలియన్ డాలర్లకు పైగానే ఆర్జిస్తున్నట్లు సమాచారం. సామాజిక బాధ్యతగా తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని అభాగ్యుల కోసం ఖర్చు చేస్తోంది. 'ప్రత్యూష సపోర్ట్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి పుట్టుకతోనే గుండె జబ్బులు ఉండే పిల్లలకు ఉచిత వైద్య సహాయాన్ని అందిస్తోంది.

# సెట్స్‌లో షారుక్‌కు గాయాలు..



షారుఖ్ ఖాన్ 'కింగ్' సినిమా షూటింగ్ లో గాయపడ్డారనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఆయన ఒక యాక్షన్ సీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు గాయాలయ్యాయని సమాచారం. ప్రస్తుతం ఆయన అమెరికాలో చికిత్స తీసుకుంటున్నారని, వైద్యులు నెలరోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో షూటింగ్ వాయిదా పడిందని తెలుస్తోంది. ఇండియన్ సినిమాలో మోస్ట్ హార్డ్ వర్కింగ్ యాక్టర్స్ లో షారుక్ ఖాన్ ఒకరు. ఎలాంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన కింగ్ ఖాన్.. తన సినిమాలతో గత మూడు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. 60 ఏళ్ల వయసులోనూ రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు. సినీ ప్రియులను ఆకట్టుకోడానికి యంగ్ హీరోలకు పోటీగా రిస్కీ స్టంట్స్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు బాలీవుడ్ బాద్ షా తన అప్ కమింగ్ సినిమా కోసం ఓ ఇంటెన్స్ యాక్షన్ సీన్ షూటింగ్ చేస్తుండగా, ప్రమాదం జరిగి గాయాలపాలైనట్లుగా వార్తలు వస్తున్నాయి.

షారుక్ ఖాన్ ప్రస్తుతం 'కింగ్' అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఈ యాక్షన్ మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమా సెట్స్ లోనే షారుక్ గాయపడినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ముంబైలోని గోల్డెన్ టొబాకో స్టూడియోలో ఓ యాక్షన్ సీక్వెన్స్ ప్లాన్ చేయగా.. షారుక్ డూప్ లేకుండా ఆ స్టంట్ చేశారట. ఈ సందర్భంగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. 'కింగ్' షూటింగ్‌లో ప్రమాదం జరగడంతో, అత్యవసర చికిత్స కోసం షారుక్ తన టీంతో కలిసి అమెరికా వెళ్లినట్లు ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని చిత్ర వర్గాలు తెలిపాయి. వైద్యులు ఒక నెల రోజుల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. దీంతో 'కింగ్' షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు.

# సాయం చేసుంటే బ్రతికేవారు

ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ కిడ్నీ సంబంధిత సమస్యలతో కన్నుమూశారు. రెండు కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ చేయించుకుంటూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స పొందలేకపోయారు. వైద్య ఖర్చుల కోసం రూ. 60 లక్షలు అవసరమని, సహాయం కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని ఆయన కుమార్తె స్రవంతి తెలిపారు. విశ్వక్ సేన్ తదితరులు తమకు తోచిన సాయం చేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. మంచు విష్ణుకి కాల్ చేసినా రెస్పాన్స్ లేదు.. 60 లక్షలు సహాయం చేసుంటే నాన్న బ్రతికేవారు: ఫిష్ వెంకట్ కూతురునటుడు ఫిష్ వెంకట్ మరణ వార్త టాలీవుడ్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం కన్నుమూశారు. వెంకట్ రెండు కిడ్నీలు పాడవడంతో కొన్నాళ్లుగా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇటీవల ఆయన్ను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా, పరిస్థితి విషమించ డంతో చికిత్స పొందుతూ మరణించారు. ఫిష్ వెంకట్ కు కిడ్నీ మార్పిడి చేయాలని వైద్యులు సూచించినప్పటికీ దాత దొరకకపోవడం, ఆర్థిక పరిస్థితులు ఆయన మరణానికి కారణమయ్యాయి. వైద్య ఖర్చులు భరించే స్థితిలో లేమని ఉన్నామని, దాతలు ఎవరైనా సహాయం చేసి ఆదుకోవాలని వెంకట్ కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఇదే విషయం మీద తాజాగా ఆయన కుమార్తె మాట్లాడుతూ.. "వైద్యానికి 50-60 లక్షలు అవుతుందని డాక్టర్లు చెప్పారు. చాలామందికి ట్రై చేశాం కానీ, ఎలాంటి స్పందన లేదు. మంచు విష్ణుకి కాల్ చేసినా, అక్కడి నుంచి రెస్పాన్స్ లేదు. ఎవరికి కాల్ చేసినా బయట దేశాల్లో ఉన్నారని చెప్పేవారు" అని అన్నారు.ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని హీరో ప్రభాస్ రూ. 50 లక్షలు ఆర్థిక సాయం చేశారని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ప్రభాస్ నుంచి తమకు ఎటువంటి హెల్ప్ జరగలేదని కుటుంబ సభ్యులు క్లారిటీ ఇచ్చారు. ఫేక్ న్యూస్ వచ్చిన తర్వాత కూడా సాయం కోసం ప్రభాస్ టీంకి కాల్ చేసినట్లుగా స్రవంతి తెలిపారు. అయితే ఈ విషయం ప్రభాస్‌కు తెలియకపోయి ఉండొచ్చని ఫిష్ వెంకట్ కూతురు అన్నారు. పెద్ద హాస్పిటల్ కి తీసుకెళ్లి కిడ్నీ మార్పిడి చేయించాలని అనుకున్నామని, కానీ అన్ని డబ్బులు తమ దగ్గర లేవని స్రవంతి చెప్పారు. హీరో విశ్వక్ సేన్ తో సహా పలువురు తమవంతు సాయం చేశారని తెలిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయడానికి తన కొడుకు ఎప్పుడూ ముందుండేవారని, ఫిష్ వెంకట్ తల్లి కన్నీళ్లు పెట్టుకున్నారు.

# మోహన్ లాల్ మరో కొత్త సినిమా..



ఏడాది పొడవునా సినిమా షూటింగులతో బిజీగా ఉండే సీనియర్ హీరోలలో మోహన్‌లాల్ ముందు వరుసలో ఉంటారు. 65 ఏళ్ల వయసులోనూ ఫుల్ జోష్ లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు సినిమాలను లైన్లో పెట్టిన కంప్లీట్ యాక్టర్.. ఈ ఏడాదిలో ఇప్పటికే 'ఎల్ 2: ఎంపురాన్', 'తుడరమ్', 'కన్నప్ప' (స్పెషల్ క్యామియో) వంటి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ క్రమంలో 'హృదయపూర్వం' అనే మరో సినిమాని విడుదలకు సిద్ధం చేస్తున్నారు. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, సంగీత్ ప్రతాప్, సంగీత ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా 'తాజాగా మూవీ టీజర్ ను రిలీజ్ చేశారు. మలయాళ సినీ ఇండస్ట్రీలో ఫహద్ ఫాజిల్ ఒక్కడే గొప్ప నటుడనే విధంగా ఓ యువకుడు నేరుగా మోహన్ లాల్ తో చెప్పే సన్నివేశంతో ప్రారంభమైన ఈ టీజర్ ఆకట్టుకుంటోంది.

# టైటిల్ మార్చేసిన దేవరకొండ..


విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వస్తున్న 'కింగ్డమ్' మూవీ జులై 31న విడుదల కానుంది. కానీ హిందీలో టైటిల్ సమస్య రావడంతో పేరు మార్చారు. గత సినిమాల ఫలితాలు నిరాశపరచడంతో ఈ సినిమాపై విజయ్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. అనిరుధ్ సంగీతం, టీజర్లకు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ సినిమాతో విజయ్ హిట్ కొడతాడో లేదో చూడాలి.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కింగ్డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ సినిమా.. జులై 31న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. తెలుగుతో పాటుగా హిందీ తమిళం కన్నడ మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరో పది రోజుల్లో గ్రాండ్ గా రిలీజ్ అవుతుండగా.. ఇప్పుడు హిందీలో ఈ మూవీ టైటిల్ ఛేంజ్ చెయ్యాల్సి వచ్చింది.

'కింగ్డమ్' సినిమాని అన్ని భాషల్లోనూ ఒకే టైటిల్ తో రిలీజ్ చెయ్యాలని ప్లాన్ చేశారు. ఇప్పటి వరకూ బయటకు వచ్చిన ప్రతీ ప్రమోషనల్ కంటెంట్ లో ఐదు భాషల్లో టైటిల్ ను ప్రస్తావిస్తూ వచ్చారు. అయితే హిందీలో ఈ చిత్రానికి సమస్య వచ్చి పడింది. ఆ టైటిల్ ను బాలీవుడ్ ఫిలిం మేకర్ ఇదివరకే రిజిస్టర్ చేయించుకోవడంతో, విజయ్ దేవరకొండ సినిమాకి వేరే పేరు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో హిందీ వెర్షన్ కు 'సామ్రాజ్య' అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లుగా అధికారికంగా ప్రకటించారు.

'కింగ్డమ్' సినిమాని హిందీలో ఆదిత్య భాటియా, అతుల్ రజనీ సమర్పిస్తున్నారు. నార్త్ సర్క్యూట్స్‌లో ఫిలిమ్స్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. విజయ్ దేవరకొండ సినిమా హిందీలో విడుదల కాదంటూ ఇటీవల కొన్ని రూమర్స్ చక్కర్లు కొట్టాయి. దీనిపై నిర్మాత నాగ వంశీ స్పందిస్తూ.. "కింగ్డమ్ అనే టైటిల్ పై హిందీలో కాంట్రవర్సీ నడుస్తోంది. విశాల్ భరద్వాజ్ ఆల్రెడీ ఆ టైటిల్ ను రిజిస్టర్ చేయించుకున్నారు. అందుకే మేం 'సామ్రాజ్య' లాంటి ఆల్టర్నేట్ టైటిల్ ఆలోచిస్తున్నాం" అని తెలిపారు. ఫైనల్ గా 'సామ్రాజ్య' అనే టైటిల్ నే ఖరారు చేశారు.

గత కొంతకాలంగా విజయ్ దేవరకొండ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో, 'కింగ్డమ్'పై బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు. 'లైగర్' మూవీ తర్వాత నార్త్ లోనూ విజయ్ పై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. ఇప్పుడు 'సామ్రాజ్య' సినిమాతో హిట్టు కొట్టి తన స్టామినా ఏంటో చూపించాలని అభిమానులు కోరుకుంటున్నారు. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేసిన సినిమా కావడం, అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందించడంతో హిందీ జనాల్లోనూ ఈ చిత్రంపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. 'కింగ్డమ్' సినిమాలో విజయ్ దేవరకొండ సరికొత్త అవతార్ లో, రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తుండగా.. సత్యదేవ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా రౌడీ బాయ్ కి స్ట్రాంగ్ కంబ్యాక్ అవుతుందని అభిమాను లు భావిస్తున్నారు. నిర్మాత నాగవంశీ ఎక్కడికి వెళ్లినా ఈ సినిమా గురించి ఓ రేంజ్ లో చెబుతున్నారు. మరి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రిజల్ట్ వస్తుందో వేచి చూడాలి.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,